

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 1 | మార్చి | 2026 | పేజీలు : 23



# అభివృద్ధి నిరంతర ప్రక్రియ



## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే
# ఉద్యోగాలు ఇవ్వాలి

ఇక్కడ కడుతున్నది వ్యాగన్ ఫ్యాక్టరీ నా... లేక కోచ్ ఫ్యాక్టరీ నా

కనీసం గెజిట్ నోటిఫికేషన్ కూడా రాలేదు

మహారాష్ట్రకు ఒక చట్టం తెలంగాణకు ఒక చట్టం ఉంటుందా

స్థానికుల ఉద్యోగాల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమే

స్థానిక యువతకు అవకాశం ఇవ్వకపోతే ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటాం: మాజీ మంత్రి హరీష్ రావు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కొలువుల కోసం కొట్లాట పేరిట హన్మకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగామాజీ మంత్రి హరీష్ రావు మిగతా 2లో..

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్): అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ప్రాముఖ్యతను బట్టి పనులు కొనసాగుతా యని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత నెల 28 నుండి 31వ తేదీ వరకు జరిగిన మేడారం మహా జాతర విజయవంతం కావడానికి అందరం మిగతా 2లో..

పట్టుదలతో అందరం కలిసి మహా జాతరను విజయవంతం చేశాం

200 సంవత్సరాలు నిలిచిపోయేలా పనులు చేశాం

పూర్తికాని 5 శాతం పనులను వెంటనే పూర్తి చేయాలి

బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



7 లో

## ఓరుగల్లు గడ్డపై నుండి
# రుద్రమ విజయం

భద్రకాళి బండ్ వద్దనుండి మోడల్ రాకెట్ ప్రయోగం విజయవంతం

మోడల్ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తదితరులు

విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపిన రాకెట్ ప్రయోగం

# గంజాయి మత్తు నుండి యువతను కాపాడుకుందాం

గంజాయి రహిత నగరంగా మారుద్దాం

గంజాయిను విక్రయించే కీలక వ్యక్తులను పట్టుకోండి

అక్రమ ఇసుక రవాణాకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించండి

5 లో

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





## తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నారెడ్డికి పితృవియోగం

కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, శాసన సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

7 లో

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ



మొదటి పేజీ తరువాయి..

పట్టుదలతో పనిచేయడం వల్లే విజయవంతమైందని, మేడారంలో భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయం నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం నకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, తదితరులు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క లు వన దేవతలను దర్శించుకున్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దనసరి సీతక్క సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజు దేవతల గద్దెల చుట్టూ రాతి నిర్మాణాన్ని, ఆలయ చుట్టూ ప్రకారం , ప్రధాన ఆర్చిలను, ప్రహరీ సాండ్ స్టోన్ చిత్రాలను, చుట్టూ డ్రైనేజీ, మీడియా టవర్ లను, గద్దెల చుట్టూ ఉన్నా గ్రిల్స్ లను ఆలయ ఫ్లోరింగ్ ను కూలంకషంగా పరిశీలించారు. అనంతరం వాహనంలో జంపన్న వాగు, హరిత, ఊరట్టం, చిలకల గుట్ట, ఆర్ టి సి జంక్షన్ లను కూలంకషంగా పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత జిల్లా అధికారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాఖల వారిగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి నిత్యం భక్తులు వివిధ ప్రాంతాల నుండి చేరుకుంటున్నారని, సెలవు రోజులలో లక్షలాదిమంది భక్తులు అమ్మవార్ల దర్శన భాగ్యం కోసం చేరుకుంటున్నారని అన్నారు. మేడారం చేరుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా నిరంతరం ఏర్పాట్లు చేస్తూనే ఉండాలని, ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలని సూచించారు. ఆలయ ప్రాంతంలో చేపట్టిన పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, గుత్తేదారులకు ఎట్టి పరిస్థితుల్లో బిల్లులు ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక





పట్టుదలతో ఈ జాతరను ఎన్నడు లేని విధంగా విజయవంతం చేయాలన్న సంకల్పంతో 251 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ప్రధాన ద్వారం తో పాటు గద్దెల ప్రాంతం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఏర్పాట్లు చేశామని, 2 వందల సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా పనులు చేయడం జరిగిందని వివరించారు. మహా జాతరకు వచ్చిన భక్తులకు త్రాగునీరు ఇబ్బంది ఏర్పడ కుండా చర్యలు తీసుకోవడంతో పాటు నివాస స్థలాలు ఏర్పాటు చేసి అధికారులు విజయవంతం చేశారని, ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించడం చెప్పుకోదగ్గ విషయమని అధికారులను అభినందించారు.



జాతరకు ముందే 95 శాతం వరకు పనులు పూర్తయ్యాయని, మిగతా ఐదు శాతం పనులను సైతం వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ప్రకారం ఆలయం పునర్నిర్మాణం చేయడం జరిగిందని, భవిష్యత్తు తరాలకు 200 సంవత్సరాల వరకు ఎంత మంది భక్తులు వచ్చిన వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కావాల్సిన వసతులను రోడ్ల విస్తరణ నివాసయోగ్యం ఇతర వసతులు కల్పించడం జరిగిందని, అమ్మవార్ల గద్దెలు, ఆలయ ప్రకారం, ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రపంచం మొత్తం జాతర వైపు చూసిందని పేర్కొన్నారు. మేడారం ప్రాంతంలో ఉన్న రెండు చెరువులను సుందరీకరించాలని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించే విధంగా చెక్ డాం ల నిర్మాణానికి ప్రణాళికల సిద్ధం చేయాలని, రహదారులకు ఇరువైపులా ప్లాంటేషన్ చేయాలని అన్నారు. భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలను గుర్తించి శాశ్వత ప్రతిపాదికన త్రాగునీరు మరుగుదొడ్లు మౌలిక వసతులు కల్పించాలని, జాతర సమయంలో దెబ్బతిన్న చిన్నచిన్న పనులను ఆలయ ఫ్లోరింగ్ డ్రైనేజీ వ్యవస్థ లోపాలను గుర్తించి వాటిని వెంటనే సరి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవార్ల శక్తిని గ్రహించి ప్రతి పని విషయంలో చొరవ చూపారని, ఏకంగా క్యాబినెట్ సమావేశం నిర్వహించి అమ్మవార్ల భక్తి చాటారని అన్నారు. ముఖ్యమంత్రి సూచన మేరకు జంపన్న వాగులో 365 రోజులు నీరు ఉండే విధంగా గోదావరి నది జలాలను జంపన్న వాగుకు మళ్ళించడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం పుణ్య స్నానాలు ఆచరించడానికి రెండు నుంచి మూడు మీటర్ల ఎత్తు నీరు నిల్వ ఉండే విధంగా జంపన్న వాగుపై ఐదు చెక్ డాం ల నిర్మాణాలు చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, మేడారం ప్రాంతంలో ఉన్న రెండు చెరువులను సుందరీకరించి అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న దేవాలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ జాతర విజయవంతానికి తోడ్పడిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు , కృషిచేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జాతర అనంతరం మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. జాతర నిర్వహణలో జరిగిన అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఈఎన్సి మోహన్ నాయక్ , జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు మునిసిపాలిటీ చైర్మెన్ చింతనిప్పుల చంద్రకళ, ఈఓ వీరస్వామి, పూజారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూ స్థానిక యువతకు ఉద్యోగాల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన వినయ్ భాస్కర్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. మా ఉద్యోగాలు మాకే కావాలి అనే బలమైన నినాదంతోనే నాడు కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. కేవలం రాష్ట్రాన్ని సాధించడమే కాదు, తెలంగాణ యువతకు 95 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏ జిల్లాకు ఆ జిల్లాలోనే 95 శాతం స్థానికత దక్కేలా రాష్ట్రపతి ఉత్తర్వులు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రం రావడం వల్లే కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని, ఇక్కడ పరిశ్రమలు రావాలని ముఖ్యంగా మన స్థానికులకు ఉపాధి ఉద్యోగాలు దొరకాలని మనం కోరుకున్నామన్నారు.కానీ ఈరోజు ఫ్యాక్టరీ వచ్చినా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వ కుండా బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. నాడు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాదాయ శాఖకు చెందిన 150 ఎకరాల భూములను హైకోర్టు నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకొని మరీ కోచ్ ఫ్యాక్టరీ కోసం ఇచ్చిందని తెలిపారు.కేవలం భూములు ఇవ్వడమే కాదు కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం నాడు బీఆర్ఎస్ ఎంపీలు రైల్వే మంత్రిని కలిసి, పార్లమెంట్లో



బీజేపీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసినట్లు పేర్కొన్నారు. ఆనాడు దేశంలో కోచ్ ఫ్యాక్టరీల అవసరమే లేదని సమాధానం చెప్పిన బీజేపీ ప్రభుత్వం, ఆ తర్వాత అస్సాం, లాతూర్ మహారాష్ట్రలలో కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసి తెలంగాణకు మాత్రం మొండి చెయ్యి చూపిందన్నారు. మహారాష్ట్రలోని లాతూర్ వ్యాగన్ ఫ్యాక్టరీలో 70 శాతం స్థానికులకే రిజర్వేషన్ ఇచ్చారని, మరి తెలంగాణలో మన కాజీపేట యువతీ యువకులకు ఎందుకు ఆ రిజర్వేషన్ కల్పించడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్రకు ఒక చట్టం, తెలంగాణకు ఒక చట్టం ఉంటుందా అని అన్నారు .రాష్ట్ర ప్రజలు బీజేపీకి 8 మంది, కాంగ్రెస్ కు 8 మంది ఎంపీలను గెలిపిస్తే వాళ్ళ తెలంగాణకు చేస్తున్న నిర్వాకం ఇదేనా అని అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎంపీ స్థానికుల ఉద్యోగాల గురించి ఎందుకు మౌనంగా ఉంటున్నారని, కేంద్ర మంత్రులు వచ్చి ఇక్కడ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేస్తామని అంటున్నా రుని,భూములు ఇచ్చిన నిర్వాసితులకు, స్థానికులకు లాతూర్ తరహాలో 70 శాతం రిజర్వేషన్ కల్పించకుండా ప్రారంభోత్సవానికి వస్తే ఎక్కడికక్కడ అడ్డుకుంటామ న్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారని తెలిపారు. ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు 200 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. నాడు కేసీఆర్ గారు ఆటో డ్రైవర్లకు క్వార్టర్లీ టాక్స్ రద్దు చేశారు. 5 లక్షల బీమా సౌకర్యం కల్పించారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరిచి, ఆటో డ్రైవర్ల డిమాండ్లను నెరవేర్చాలని, వారికి ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు దేశంలోనే ప్రసిద్ధి గాంచిన కాజీపేట జంక్షన్ ప్రాధాన్యత రోజురోజుకూ తగ్గిపోతుందని, ఆంధ్రప్రదేశ్లో విశాఖప ట్నం రైల్వే జోన్ కు ఇచ్చినట్లుగానే, కాజీపేటను కూడా తక్షణమే రైల్వే జోన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బడే భాయ్.. ఛోటే భాయ్ అంటూ మాట్లాడే రేవంత్ రెడ్డి కాజీపేట జంక్షన్ ను రైల్వే జోన్ గా ఎందుకు చేయించడం లేదని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి అడగడం




లేదన్నారు. కాంగ్రెస్ ఎంపీలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడం లేదు. తాను చేసిన అవినీతిని కేంద్రం బయటపెడుతుందనే భయంతోనే రేవంత్ రెడ్డి మౌనంగా ఉంటున్నారా అని అన్నారు. కాజీపేటలో స్థానికుల ఉద్యోగాల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అని, ఈ అంశంపై రాజ్యసభలోనూ బీజేపీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# తూర్పు డాన్ కు ఎక్సైజ్ శాఖ సలాం..?

## అతని కనుసన్నల్లోనే బెల్టు బాదుడు

## మామూళ్ల మత్తులో అధికారులు

మల్హర్, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య : మల్హర్ రావు మండలంలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. మద్యం వ్యాపారంలోనే ఆరితేరిన తూర్పు డాన్ కనుసన్నల్లోనే ఎక్సైజ్ శాఖ పని చేస్తున్నట్లు ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కాటారం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని మద్యం దుకాణాలు తనే అక్రమంగా హస్తగతం చేసుకుని అడ్డగోలుగా బెల్టు షాపుల దందా సాగిస్తూ అందినకాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐతే మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల తో పాటు కొయ్యూరు గ్రామంలో ఉన్న మద్యం దుకాణాల పరిధిలోని అన్ని గ్రామాల్లో వీదికో నాలుగు చొప్పున బెల్టు షాపులు ఏర్పాటు చేసిన మద్యం సిండికేట్ వ్యాపారులు అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. ఈ మద్యం అమ్మకాలు రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 /7 ఏరులై పారుతుంది. గ్రామాల్లో మంచినీరు దొరకని పరిస్థితి నెలకొంది కాని మద్యం మాత్రం గల్లీ గల్లీకి బెల్టు షాపులు దర్శనం ఇస్తున్నాయి. బెల్టు షాపుల్లో మైనర్లకు సైతం మద్యం విక్రయిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణంలో అన్ని బ్రాండ్లు విక్రయించకుండా మద్యం ప్రియులు ఎక్కువగా సేవించే కింగ్ ఫిషర్, ఐబి, ఓసి, రాయల్ స్టాగ్ లాంటి బ్రాండ్లు వైన్స్ లో విక్రయించకుండా బెల్టు షాపులకు మాత్రమే విక్రయిస్తు




వాటినే ఇష్టపడి సేవించే వారు బెల్టు షాపులను ఆశ్రయించేలా చేసి ఒక్కో క్వాటర్, బీరు పై అదనంగా రూ 40 నుండి 60 వరకు బాదుతూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. లాటరీ పద్ధతిలో అనుభవం లేని వ్యక్తులకు వైన్ షాపులు దక్కడంతో వారికి కొంతమేర నగదును చెల్లించి వారి పేరిట మద్యం వ్యాపారంలో సిద్ధహస్తులైన తూర్పు డాన్ తెర వెనుక నుండి ఈ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ దందాను అడ్డుకోవల్సిన సంబందించిన ఎక్సైజ్ శాఖ అధికారులు తూర్పు డాన్ కు సలాం కొడుతుండడంతో బెల్టు బాదుడుకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



## డ్రైనేజీల పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ కొండగుర్ల బాపు

మహాముత్తారం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: శనివారంఐటి శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ నిధులతో మహాముత్తారం మండల కేంద్రంలో డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గొర్ల బాపు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, ఎక్స్ జెడ్పిటిసి లింగమల్ల శారద దుర్గయ్య, ఉపసర్పంచ్ రామ్మేని పూజిత, టౌన్ యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, వార్డు మెంబర్లు మాంతమ్మ, రాజేందర్, రాజయ్య, నితిన్, లక్ష్మణ్, గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, పుట్టల మల్లయ్య, లింగమళ్ల మల్లేష్,బాపు,లింగయ్య, లక్ష్మణ్, రాజేందర్,కారోబార్ ఫాషి తదితరులు పాల్గొన్నారు.

# చేసిన సేవలే గుర్తుంటాయి: ఎంఈఓ రఘునందన్ రెడ్డి

జఫర్ ఘడ్, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య:ఏ ఉద్యోగి అయిన వారు అందించిన సేవలనే ఎవరైనా గుర్తుంచుకుంటారని, మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని తమ్మడపల్లి జి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అంచూరి సురేష్ ఉద్యోగ విరమణ కార్యక్రమంశనివారం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఇట్టి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ రఘునందన్ రెడ్డి మాట్లాడుచూ జఫర్ గడ్ మండల కేంద్రానికి చెందిన సురేష్ , ఇదే మండలంలోఎస్జీటీగా నియామకం అయి పలు పాఠశాలల్లో పనిచేసి చివరికి ఉద్యోగ విరమణ సైతం ఇదే మండలం నుండి కావడం అరుదైన అవకాశమని పేర్కొన్నారు. తాను చదువుకున్న జఫర్ గడ్ ప్రాథమిక, మరియు ఉన్నత పాఠశాలల్లో సైతం తన సేవలనందించారన్నారు.వృత్తి నిబద్ధత-సామాజిక బాధ్యత లక్ష్యంతో ఏడు





సంవత్సరాల పాటు 10 వ. తరగతి ఉపాధ్యాయులకు నిర్వహించిన ఉచిత సమ్మర్ కోచింగ్ లోక్రియాశీల పాత్ర వహించారన్నారు.7,10వ. తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు నిర్వహించడం సామాజిక బాధ్యతకు అద్దం పడుతుందన్నారు.సురేష్ తాను చేసిన సేవలను విద్యార్థులు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని వివరించారు.అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామ పంచాయితీ సిబ్బంది,ఉద్యోగ సంఘాలు సురేష్ ను మెమొంటో ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యాధికారి, బత్తిని రాజేందర్ ,కూనూర్ హైస్కూల్ హెచ్ ఎం ఫర్వాజ్ ,తిడుగు సర్పంచ్ గోపు సోమయ్య,డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వేణు, ఆంజనేయులు ,వేణుగోపాల్ ,గిరిబాబు, వెంకటాచారి,నాగేందర్ , యాదవరెడ్డి,తో పాటు తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను ఉపాధ్యాయులు నిర్వహించడం జరిగింది.

## నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ




భూపాలపల్లి, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, వైఎస్ కె ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కోర్సుల్లో ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ తెలిపారు. సాఫ్ట్ స్కిల్స్, కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్, బిజినెస్ ప్రాసెస్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ (బి ఎఫ్ ఎస్ ఐ) వంటి అంశాలలో శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు జాబ్ గ్యారంటీ ఉంటుందని స్పష్టం చేశారు.కావలసిన ధృవపత్రాలు:ఆధార్ కార్డ్ పాన్ కార్డ్విద్యార్హత సర్టిఫికేట్ జిరాక్స్ ప్రతులుఈ శిక్షణ కార్యక్రమం టాస్క్ కార్యాలయం, మొదటి అంతస్తు, ఐటి టవర్, కరీంనగర్ లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి బ్యాచ్ 02-03-2026 నుండి 22-03-2026 వరకు కొనసాగుతుందని ఆసక్తి గల అభ్యర్థులు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు.

# కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు

గణపురం రూరల్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య :కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం శుద్ధ ద్వాదశి పర్వదినం సందర్భంగా గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా





కార్యక్రమాల్లో భాగంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ సభ్యులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ హై స్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవం

గీసుగొండ ఫిబ్రవరి 28 మేజర్ (సూర్య) జాతీయ సైన్స్ దినోత్సవాన్ని అన్ని పాఠశాలల్లో ఘ నం గా నిర్వహిం చారు. ధర్మారంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో విద్యార్థులు పలు రకాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు.



విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సైన్స్ ఎగ్జిబిట్ లో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు.విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికి తీయడానికి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిట్స్ దోహదపడతాయని కరస్పాండెంట్ ఎన్.సూర్యనారాయణ,ప్రిన్సిపాల్ ఎన్.రాజేశ్వరి తెలిపారు.

# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



## కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

### ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

మరిపెడ,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్(సూర్య):జిల్లా వ్యాప్తంగా ఈనెల 25 తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని కలెక్టర్ శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా పరిశీలించారు.పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా ,సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి,వివరాలు అడిగి తెలుసుకున్నారు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, త్రాగునీరు అందించాలని సూచించారు,సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు.జిల్లాలో (18) పరీక్ష కేంద్రాల ద్వారా మొదటి సంవత్సరం 4158,రెండవ సంవత్సరం 4129,మొత్తం 8287 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఈ రోజు (3822) మంది పరీక్షలకు హాజరు కాగా, (65) మంది గైజరయ్యారు.

ఇప్పటికే పరీక్షల నిర్వహ ణపై ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ,సమావేశాలు నిర్వహించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసామని,ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపర్డెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్,సిట్టింగ్ స్క్వాడ్స్, ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష జరిగే సమయాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు.ఈ తనిఖీల్లో వారి వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్.మదర్,మరిపెడ ఎమ్మార్వో కృష్ణవేణి,సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.

### విద్యార్థుల నుండి వచ్చిన ఫిర్యాదులపై

## తక్షణమే చర్యలు తీసుకోండి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల నుండి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ గురు కుల పాఠశాలల విద్యార్థుల సమస్య లను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేం



దుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. హాస్టళ్లలో కంప్లైంట్ బాక్సును ఏర్పాటు చేసి, విద్యార్థుల సమస్యలను స్వయంగా తెలుసుకునే పైలట్ ప్రాజెక్టు అమలు చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల ఆర్సిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంబంధిత సంక్షేమ శాఖ అధికారులు, హాస్టల్, గురుకుల ఆర్సిఓల సమక్షంలో కంప్లైంట్ బాక్సులో వచ్చిన ఫిర్యా దుల ను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.విద్యార్థుల నుండి వచ్చిన ఫిర్యాదులను శాఖలవారీగా వర్గీకరించి, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల నుండి వచ్చిన ప్రధాన ఫిర్యాదులు క్రికెట్ కిట్స్ మరియు స్పోర్ట్స్ యూనిఫామ్లు అవసరమని,సబ్జెక్ట్ టీచర్లు సరిగా బోధించకపోవడం. వాష్రూమ్లు సరిపోకపోవడం, మరమ్మతుల అవసరం, స్కూల్ హెడ్మాస్టర్ వ్యవహార శైలి వల్ల ఇబ్బందులు,ఏఎన్ఎం విధులు సక్రమంగా నిర్వహిం చకపోవడం వంటి సమస్యలువిద్యార్థులు చీటీల రూపంలో తమ సమస్య లను నేరుగ జిల్లా కలెక్టర్ తెలియజేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక తను తీసుకొచ్చింది. సమావేశంలో డిబిసిడిఓ పుష్పలత, డిఎస్డిఓ భాగ్యలక్ష్మి, డిఎండబ్ల్యూఓ రమేష్, డిఇఓ రంగయ్య నాయుడు, డిడబ్ల్యూఓ రాజమణి, జిసిడిఓ ఫ్లోరెన్స్, సంబంధిత సంక్షేమ హాస్టల్ ఆర్సిఓలు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాలులో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో పలు కీలక శాఖల్లో గిరిజన జాతికి చెందిన అధికారులు సేవలందించడం గర్వకారణమని పేర్కొన్నారు. జాతికి సేవ చేయడం ప్రతి ఒక్కరికి దక్కే అదృష్టమని అన్నారు.జిల్లా కేంద్రంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారా భవనం మంజూరు చేసినట్లు తెలిపారు. అవసరమైతే అదనపు నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు పూర్తి చేయుటకు చర్యలు





తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వ పరంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల కు అభినందనలు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆ రోజుల్లోనే బంజారా జాతికి విద్యా, విజ్ఞాన పరంగా దిశానిర్దేశం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని సమగ్ర అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, గిరిజన సంక్షేమ అధికారి నాగ సాగర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్, కమిటీ సభ్యులు దేవన్, కౌన్సిలర్లు, గిరిజన



సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ రాకెట్ ప్రయోగం వరంగల్ కు గర్వకారణం

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య : భద్రకాళి బండ్ వద్ద రాకెట్ లాంచింగ్ ప్రోగ్రాం నిర్వహించడం వరంగల్ కు గర్వకారణమని, జిల్లాకు ఎంతో ఖ్యాతిని తీసుకొచ్చిందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హను మ కొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఖగోళ శాస్త్రం, అంతరిక్ష ఆవిష్కరణలు, ఏటిడిఆర్ఎల్ రూపొందించిన రుద్రమ రాకెట్ ప్రయోగం తదితర అంశాలపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని ప్రసంగించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భద్రకాళి బండ్ వద్ద రాకెట్ లాంచ్ కార్యక్రమం నిర్వహించడం వరంగల్కు గర్వకారణమని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నట్లు, అదే విధంగా వరంగల్ను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతోందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ ముందంజలో ఉందని, ఇందులో విద్యార్థుల భవిష్యత్తు దాగి ఉందన్నారు. విద్యార్థులు ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాల్లో పాల్గొని తమ ఆసక్తులు, లక్ష్యాలను గుర్తించి కష్టపడి చదివి ముందుకు సాగాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. రాకెట్ లాంచ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శశాంక్ ను అభినందిస్తూ, విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా, విజ్ఞానం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. మార్చి 10 లేదా 11 తేదీల్లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ జిల్లా పర్యటనకు రానున్నారని తెలిపారు. హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్ పునరుద్ధరణపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, సుమారు రూ.10 నుండి 12 కోట్ల వ్యయంతో ఆధునీకరణ చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి రెండు రోజుల పాటు జిల్లాలోనే ఉండి ఆసుపత్రులు, సైన్స్ సెంటర్, విద్యాసంస్థల అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు విజ్ఞానం చేరువ చేసే కార్యక్రమాలు నిర్వహించడం శ్లాఘనీయమని, భవిష్యత్ భారతదేశాన్ని నిర్మించేది విద్యార్థులేనని అన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నిట్ డైరెక్టర్ మరియు ప్రొఫెసర్లు మొదటి రోజు నుంచే పూర్తి మద్దతు అందిస్తున్నారని తెలిపారు. అందరి దూరదృష్టి, సమన్వయంతోనే ఈ 10 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించగలిగామని అన్నారు. స్పేస్ ఎడ్యుకేషన్ను ప్రజలకు మరింత చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించిన బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచన, ఆధారాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకునే సంస్కృతిని పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మన యువత నక్షత్రాలను కేవలం వీక్షించడానికే కాకుండా, వాటిని చేరుకునే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఏటిడిఆర్ఎల్ వ్యవస్థాపకుడు, మోడల్ రాకెట్ 'రుద్రమ' రూపకర్త శశాంక్ భూపతి మాట్లాడుతూ రాకెట్ ప్రయోగ విజన్కు అందించిన ప్రోత్సాహానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇది కేవలం సైన్స్ డే కార్యక్రమం మాత్రమే కాదని, భవిష్యత్ అంతరిక్ష ఎకోసిస్టమ్ నిర్మాణానికి దారితీసే దిశగా ప్రారంభమైన ఉద్యమమని పేర్కొన్నారు. వచ్చే 50, 100 సంవత్సరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముం దుకు సాగుతున్నామని, ఈ రోజు చేసే ప్రతి చిన్న ప్రయత్నం ఒక గొప్ప ఆలోచనకు విత్తనమవుతుందని తెలిపారు. మనమూ చేయగలం అనే నమ్మకాన్ని వరంగల్ నగరం నిరూపించిందన్నారు. మన వనరులు, సామర్థ్యాలు దేశాభివృద్ధికి దోహదపడాలని, జాతీయ జీడీపీ వృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన సమయం ఇదేనన్నారు. ప్రస్తుతం ప్రపంచ అంతరిక్ష రంగం సుమారు ఒక ట్రిలియన్ డాలర్ల ఎకోసిస్టమ్గా అభివృద్ధి చెందుతోందని, గ్లోబల్ స్పేస్ ఎకానమీలో భారతదేశం వాటా సుమారు 4 శాతంగా ఉందని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో అది 8 నుండి 15 శాతం వరకు పెరగాలనే లక్ష్యంతో కృషి చేయాలన్నారు. చారిత్రక ప్రాముఖ్యత గల కాకతీయుల రాజధాని వరంగల్ నుంచి ఈ ప్రయాణం ప్రారంభించడం గర్వకారణమన్నారు. కాకతీయుల శిల్పకళలోని జ్యామితీయ సూత్రాల నుంచి ప్రేరణ పొంది స్పేస్ ఆర్కిటెక్చర్ డిజైన్లు రూపొందిస్తున్నామని వివరించారు.ఒకే వ్యయంతో ఏడు ఉపగ్రహాలను పంపగల విధంగా రూపకల్పన చేస్తున్నామని, వరంగల్ను భవిష్యత్తులో స్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. విజ్ఞానం, సంస్కృతి, సాంకేతికత కలిసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు, సామాజికవేత్త ఇవి శ్రీనివాసరావు, ఏటిడిఆర్ఎల్ బృందం, సామాజికవేత్త ఇవి శ్రీనివాసరావు, ఏటిడిఆర్ఎల్ బృందం ప్రతినిధులు, నగరవాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.










# గంజాయి మత్తు నుండి యువతను కాపాడుకుందాం

హనుమకొండ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: దేశ భవిష్యత్తు అయిన యువత గంజాయి మత్తు బానిసలు కాకుండా గంజాయి విక్రయించే మూలాలపై దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. శనివారం పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముందుగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులు, వారెంట్లు, అధికారులు, సిబ్బంది పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని, చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అదే విధంగా యం.జి.యం, రైల్వే స్టేషన్ల ప్రాంతాల్లో సైతం సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు, కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్కు అనుసంధానం చేయాలని, గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకోకుండా గంజాయిని విక్రయించే వారిని గుర్తించి అరెస్టు చేయాలని అన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, అక్రమ ఇసుక రవాణాపై స్టేషన్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఎవరైన ఆలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత, శుభంనాగ్తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, అర్.ఐలు ఎస్.ఐలు పాల్గొన్నారు.



## అయ్యా...కలెక్టర్ సార్..

# వృద్ధులకు దయచూపండి

వెంకటాపూర్(రామప్ప) ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: కలెక్టర్ సార్ .. నేను ఒక వృద్ధుడిని దయచూపండి అంటూ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కత్తుల గట్టుమల్లు కోరారు.ఈ సందర్భంగా గట్టు మల్లు సూర్యతో మాట్లాడు తూ.. వృద్ధాప్య ఫించన్ కోసం గ్రామంలో ఉన్న పోస్టాఫీసుకు ఎండలో కిలోమీటర్ దూరం నడిచి వచ్చానని,అలసిపోయి చేత కాక దారిమధ్యలో అక్కడక్కడ చెట్లకింద సేద తీరుతూ పోస్టాఫీసుకు చేరుకున్నట్లు తెలిపారు.నేను పండు ముసలాడిని, చాలా దయనీయమైన పరిస్థితి. ఎండకు వడదెబ్బ తగిలి చనిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు.నడవ లేని వృద్ధులకు అధికారులు లేదా పించన్ ఇచ్చే పోస్ట మాస్టర్లు లబ్దిదారుడి ఇంటికి వెళ్లి ఇవ్వాల్సి ఉంటుంది. కాని అలా ఇవ్వక సంబంధిత అధికారులు వృద్దులప్రాణాల మీదకు తెస్తున్నారని అన్నారు.అదేవిధంగా పూర్తిగా అంగ వైకల్యం కలిగిన వారికి కూడా ఇంటి వద్దే పింఛన్లు ఇప్పించేలా జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు.



# కళ్యాణం... కమనీయం

### ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మెన్ పొట్లల్లి శ్రీధర్ రావు,ఈఓ లక్ష్మి ప్రసన్న

### ఆలయాభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య





స్టేషన్ ఘనపూర్, (చిల్పూర్),ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని గుట్టపై గల శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణం కమనీయంగా జరిగింది. అర్చకుల వేదమంత్రాల నడుమ వేడుకను అంగరంగ వైభవంగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఉత్సవంలో వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ ఉత్సవాన్ని కన్నులారా వీక్షించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈఓ లక్ష్మిప్రసన్న స్వామి వారికీ పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎంపీకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవ కార్యక్రమాలను తిలకిస్తూ భక్తులతో కలిసి భక్తిసేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. చిల్పూర్ గుట్ట ఆలయం ప్రాంత ప్రజలకే కాకుండా పరిసర జిల్లాల భక్తులకు కూడా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు.ఈ ఉత్సవంలో ఓ భక్తుడు వెంకటేశ్వర స్వామి వేశాధారణలో భక్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈఓ లక్ష్మిప్రసన్న,జూనియర్ అసిస్టెంట్ మోహన్, ధర్మకర్త మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అర్చకులు ఆలయ సిబ్బంది, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వరంగల్ లీగల్ :28 ఫిబ్రవరి: మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి స్థానిక అమృత ఆసుపత్రి సౌజన్యంతో జిల్లా కోర్టు ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు నిర్మల గీతాంబ, బి.అపర్ణ దేవి ప్రారంభించిన ఈ వైద్య శిబిరంలో వరంగల్ హనుమకొండ జిల్లాల అదనపు, సబ్ కోర్టు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అమృత ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది రక్తపోటు, బాడీ మాస్ ఇండెక్స్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య పరిరక్షణపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం. సాయి కుమార్, జి.రామలింగం ,వివిధ కోర్టుల న్యాయమూర్తులు, హనుమకొండ జిల్లా న్యాయవాద సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ, న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్ దినోత్సవం



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల యందు రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా ఫిబ్రవరి 28 నాడు జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఆనంద ఉత్సవాలతో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సినాప్సిస్ ఫర్ గుడ్ హైదరాబాద్ నుండి అలివా ప్రతిచియు డబ్ల్యూ హెచ్ మేనేజర్స్ అమర్నాథ్ మరియు ఆస్మా లు అదేవిధంగా జిల్లా విద్యాశాఖ ములుగు నుండి ఏ ఎం ఓ శ్యాంసుందర్ రెడ్డి ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ బాబు . అదేవిధంగా వెంకటాపురం మేజర్ గ్రామ పం చాయతీ సర్పంచ్ తాటి సరస్వతి ఉప సర్పంచ్ సిర్బుద్ధి న్ (సన్నీ ) ఏ ఏ పి సి చైర్మన్ స్వరూప రాణి సభ్యులు కూడా . ములుగు జిల్లా కోఆర్డినేటర్ రమేష్ ఏ ఎం ఓ శ్యాంసుందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనివారు. మాట్లాడుతూ భారతదేశంలో సైన్స్ దినోత్సవాన్ని ఈరోజు పాఠశాలలో జరుపుకుంటా రని, నేర్చుకోవడం ద్వారా సృజనాత్మకత దారితీస్తుందని, జ్ఞానాన్ని పెంపొందిస్తుందని ,జ్ఞానం మనిషిని గొప్పవాడిని చేస్తుందని, తెలుసుకుందాం నేర్చుకుందాం జ్ఞానవంతులై భారతదేశాన్ని గొప్ప దేశంగా తీర్చిదిద్దామని గొప్పవారీగా విరజిల్లుతూ మన భారత దేశాన్ని అభ్యున్నత స్థానంలో ఉంటుందని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో మొదటి ద్వితీయ. ద్వితీయ బహుమతులు కూడా సి నాసిస్ ఫర్ గుడ్ వారి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం ఏ ఏ పీ సి చైర్మన్ సభ్యులు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.







# ఘనంగా ఉచిత స్వర్ణప్రాశన శిబిరం

### పితృస్మరణార్థం డాక్టర్ అంజిరెడ్డి సామాజిక సేవ

### 120 మంది చిన్నారులకు ఉచితంగా ఔషధ పంపిణీ

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ : కొడిమల సత్తిరెడ్డి జ్ఞాపకార్థం ఉచిత స్వర్ణప్రశనా ప్రతి పుష్యమి నక్షత్రా రోజునా వేద ఆయుర్వేధిక్ పంచకర్మ వెల్నెస్ సెంటర్ హాస్పిటల్ డాక్టర్ అంజిరెడ్డి లండన్ కిడ్స్ ప్రీస్కూల్ సిద్దిపేట రోడ్ మెడికల్ కాలేజీ ఎదురుగా జనగాం వద్ద లో ఉచిత స్వర్ణప్రశనా శిబిరాన్ని 28/02/2026. నిర్వహించారు.6 నెలల నుండి 16 సంవత్సరాల వయస్సు వారికి వర్తిస్తుంది.పిల్లలో కందరములు మరియు ఎముకల పటిష్టకి,మేధశక్తికి కి ,జీర్ణ శక్తి పెంపొడిస్తుంది.శరీరం యొక్క రంగు మరియు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. అని డాక్టర్ అంజిరెడ్డి గారు మాట్లడారు.120 మంది పిల్లలు స్వర్ణప్రశం తిస్కున్నారు.వేదా హాస్పిటల్, జనగాం గత మూడు సంవత్సరాలుగా ప్రతి నెలా పుష్యమి నక్షత్రం రోజున ఉచితంగా స్వర్ణప్రశన డ్రాప్స్ అందిస్తూ ఒక సత్కార్యాన్ని కొనసాగిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా అనేక చిన్నారులు ఆరోగ్యంగా, బలంగా ఎదగడానికి






సహాయం అందుతోంది.ఈ సేవను తండ్రి కొడిమల సత్తిరెడ్డి జ్ఞాపకార్థంగా ప్రారంభించగా, డా. అంజిరెడ్డి ఈ కార్యక్రమాన్ని జీవితాంతం కొనసాగించాల నే గొప్ప నిర్ణయం తీసుకున్నారు.చిన్నారుల శారీరక మరియు మానసిక అభివృద్ధికి తోడ్పడే స్వర్ణప్రశన అనే ఔషధ సేవను ఉచితంగా అందించడం వేదా హాస్పిటల్ యొక్క ప్రధాన ధ్యేయంగా మారింది.ఈ మహత్తర సేవ ద్వారా సమాజంలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం,ప్రతి చిన్నారికి మంచి ఆరోగ్యం అందించాలనే సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం.వేదా హాస్పిటల్, జనగాం ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తూ, తండ్రి కొడిమల సత్తిరెడ్డి స్ఫూర్తిగా, సమాజ సేవలో అంకితభావంతో ముందుకు సాగుతుంది. ఈ కార్యక్రమంలో వేద ఆయుర్వేదిక్ పంచకర్మ అండ్ వెల్నెస్ సెంటర్ నుండి విచ్చేసిన డాక్టర్ అంజి రెడ్డి మరియు వారి వైద్య బృందం పాల్గొని చిన్నారులకు స్వర్ణప్రాశన నిర్వహించారు.అలాగే స్కూల్ యాజమాన్యం తరఫున ప్రిన్సిపల్ శ్రీమతి సింధూజ, ఉపాధ్యాయులు శ్రీమతి మౌనిక, శ్రీమతి స్వాతి మరియు యాజమాన్య సభ్యులు శ్రీ మధుసాయి, శ్రీ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# అగాపే గుడ్ షెఫర్డ్ హై స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ : జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అగాపే గుడ్ షెఫర్డ్ హై స్కూల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించారు. మొత్తం 127 ఎగ్జిబిట్స్ ను విద్యార్థులు రూపొందించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ డా. కె ఎమ్ జాన్ మరియు కరస్పాండెంట్ కె.ఎమ్. జయమణి జాన్ ముఖ్య అతిథులుగా హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్నారులు చేసిన కృషిని మనమంతా అభినందించాలని, ఇతరులను అభినందించడం వారి ఉత్సాహాన్ని పెంచుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అందరూ బాల శాస్త్రవేత్తలుగా కనిపిస్తున్నారని ప్రశంసించారు. న్యాయనిర్ణేతలుగా డాక్టర్ క్యారల్, సెరీనా విగ్ మరియు పేర్ని స్వరూప వ్యవహరించారు. ఉత్తమ ప్రదర్శనలు కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ టి. రాజు, వి. శ్రీనివాస్, కృష్ణమూర్తి, నందకిశోర్, కె. మార్టిన్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తే నేటి పిల్లలే రేపటి శాస్త్రవేత్తలవుతారని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న జ్ఞానాన్ని వెలికితీయడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు విశేషంగా హాజరై అభినందించారు.










# తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నారెడ్డికి పితృవియోగం

### కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, శాసన సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సాధన గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు నేత గాదే ఇన్నారెడ్డి తండ్రి సాల్మన్ రెడ్డి వయోభారంతో శనివారం ఉదయం మరణించారు. మరణించిన విషయం తెలుసుకున్న తెలుసుకుని శాసనసభ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు, మాజీ మత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే లు తాటికొండ రాజయ్య, ఆరూరి రమేష్ లతో కలిసి వారి కుటుం బాన్ని పరామర్శించారు సాల్మన్ రెడ్డి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు హరీశ్ రావు ధైర్యం చెప్పారు.పరామర్శించిన వారిలో, పెద్ది సుదర్శన్ రెడ్డి గారు, నాగుర్ల వెంకన్న, ఎర్రోళ్ల శ్రీనివాస్ మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఓరుగల్లు గడ్డపై నుండి 'రుద్రమ' విజయం



హనుమకొండ , ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: ఓరుగల్లు గడ్డపై నుండి తొలిసారిగా మోడల్ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఏటిడిఆర్ఎల్, కుడా, వరంగల్ ఎన్ఐటి సమన్వయంతో చేపట్టిన ఈ ప్రయోగం భద్రకాళి బండ్ వేదికగా నిలిచింది. శనివారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో రుద్రమ గా నామకరణం చేసి రాకెట్ ను రూపొందించిన శశాంక్ భూపతి, ఏటిడిఆర్ఎల్ బృందం సభ్యులు భద్రకాళి బండ్ వద్ద నుండి మోడల్ రాకెట్ ను ప్రయోగించారు. మోడల్ రాకెట్ రుద్రమ వేగంగా ఆకాశం వైపు దూసుకెళ్లింది. హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన చారిత్రక వరంగల్ నగరంలో మోడల్ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు పెద్ద ఎత్తున భద్రకాళి బండ్ వద్దకు విద్యార్థులు, యువత, నగరవాసులు చేరుకున్నారు. వీరందరూ చూస్తుండగానే ఏటిడిఆర్ఎల్ బృందం సభ్యులు రాకెట్ ప్రయోగాన్ని చేపట్టగానే విద్యార్థులు యువత నగరవాసులు ఆసక్తిగా తిలకించారు. రాకెట్ ప్రయోగం విజయవంతంగా నింగి వైపు దూసుకెళ్తుండడంతో ఉత్సాహంగా కేరింతలు పెట్టారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా చేపట్టిన రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో సరికొత్త చరిత్రను సృష్టించింది. తొలి దశగా చిన్న మోడల్ రాకెట్ ప్రయోగంగా మొదలుపెట్టిన రాకెట్ ప్రయోగం విజయ తీరాలకు చేరడంతో రానున్న భవిష్యత్తులో పెద్ద స్వప్నాలకు నాంది పలికింది. నూతన ఆవిష్కరణలకు, మరింత మంది ఔత్సాహికులను విజ్ఞాన తీరాల వైపు నడిపించేందుకు ఈ ప్రయోగం ఊతమిస్తోంది. భద్రకాళి బండ్ వద్ద రాకెట్ ప్రయోగానికి వేదిక కావడంతో వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు. రాకెట్ ప్రయోగం కౌంట్ డౌన్, ఆకాశం వైపు రాకెట్ సాగే దృశ్యాలను వీక్షించేందుకు డిజిటల్ స్క్రీన్ ను ఏర్పాటు ఏర్పాటు చేశారు. భద్రకాళి బండ్ పై నిర్వహించిన ప్రయోగంలో రాకెట్ ఒకటి రెండు దశల్లో అద్భుతంగా ఎగిరి నిర్దేశిత ఎత్తును చేరుకోగా మూడో దశలో గాలి దుమారం కారణంగా స్వల్ప సాంకేతిక ఇబ్బంది తలెత్తినప్పటికీ చివరకు మొత్తం ప్రయోగ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది.

**రాకెట్ ప్రయోగాన్ని వీక్షించిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్...**

భద్రకాళి బండ్ వద్ద మోడల్ రాకెట్ రుద్రమ ప్రయోగాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త శేషగిరిరావు, ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సెక్రటరీ డైరెక్టర్ రఘునందన్ కుమార్, తదితరులు గ్యాలరీ నుండి వీక్షించారు. రాకెట్ ప్రయోగం అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మోడల్ రాకెట్ ప్రయోగం విద్యార్థులు యువతలో విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు భవిష్యత్తు ప్రయత్నాలకు వేదికగా నిలిచిందన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 28: బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా,సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థి ని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిం చాలని,విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని,త్రాగునీరు అందిం చాలని సూచించారు.సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనిస్తూ ఉండాలన్నా రు. ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష జరిగే సమయాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్.మదర్,తహసిల్దార్ నాగరాజు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.



### విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు

# 'స్ఫూర్తి' కార్యక్రమం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వంచనగిరి కెజిబివి ల్లో జరిగిన స్ఫూర్తి కార్యక్రమాల్లో పాల్గొన్న కలెక్టర్**



గీసుగొండ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల అభివృద్ధి, మానసిక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా 'స్ఫూర్తి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. శనివారం గీసుగొండ మండలం ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వంచనగిరి కేజీబీవీలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారు భవిష్యత్తులో సాధించాలనుకుం టున్న లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. విద్యార్థులు భయాన్ని జయిస్తే ఏ లక్ష్యా న్నైనా సాధించగలరని, ఆత్మస్థైర్యం పెంపొందించడమే స్ఫూర్తి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. పరీక్షల నేపథ్యంలో, ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల్లో ఉన్న భయాందోళనలు తొలగించి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు. మానసిక దృఢత్వాన్ని పెంపొందించే రెండు లఘు చిత్రాలను విద్యార్థులతో కలిసి వీక్షించి, అందులోని సందేశాలను చర్చించారు. యునిసెఫ్, యునెస్కో, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన జీవన నైపుణ్యాల అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలోని 99 ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, నిపుణుల సహకారంతో విద్యార్థులకు పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లు, ఒత్తిడిని ఎదుర్కొనే విధానం, సామర్థ్యాల వికాసంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి కూడా సమానంగా అవసరమని పేర్కొన్నారు.అంతకుముందు పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, మధ్యాహ్న భోజన పథకం, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవీందర్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# ఆకాంక్షిత స్థితి నుండి ఆదర్శప్రాయ స్థితికి జిల్లా పురోగతి సాధించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:జిల్లాను ఆకాంక్షిత స్థితి నుండి ఆదర్శప్రాయ స్థితికి తీసుకెళ్లేందుకు అన్ని శాఖల అధికారులు






సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ నిర్దేశించిన విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ, పశుసంవర్ధక వంటి ఐదు అంశాలలో జిల్లాలో నూరు శాతం ప్రగతి సాధించేలా కార్యాచరణ రూపొందించి కచ్చితమైన అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి సూచికలో స్థిరమైన పురోగతి సాధించేందుకు శాఖల వారీగా లక్ష్యాలను నిర్ణయించి, నిరంతర సమీక్షల ద్వారా ఫలితాలను



సాధించాలని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమన్వయం పెంపొందించి, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు.కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరిం చనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమం అమలు, సమీక్ష, నివేదికల సమర్పణలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంపూర్ణత అభియాన్ ప్రత్యేక అధికారి కృష్ణ కడు, సీపీఓ జవహర్, విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ లను కలిసిన పద్మశాలి సంఘం నాయకులు




## అధిక నిధులు మంజూరు అయ్యేలా కృషి చేసి భూపాలపల్లిని అభివృద్ధి చేయాలని వినతి

భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ సూర్య : మున్సిపల్ ఎన్నికల అనంతరం ఇటీవల నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ లు బుర్ర కొమురయ్య గౌడ్, అంబాల శ్రీనివాస్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ లను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం ఆ సంఘం అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణలు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చొరవతో భూపాలపల్లి మున్సిపాలిటీకి మరిన్ని నిధులు సమకూర్చేలా కృషి చేసి పట్టణాన్ని అభివృద్ధి చేసేవిధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, భూపాలపల్లిలో ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద, వీధి కుక్కల సమస్య, డ్రైనేజీ లోపాలు, రోడ్ల దుస్థితి వంటి



సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గోనె భాస్కర్, భాగవతం బిక్షపతి, షేర్ కుమార్, పాసిగంటి శ్రీనివాస్, కుసుమ రాజయ్య, పినుమళ్ల రమేష్, మామిడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



గణపురం రూరల్, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో భారతదేశ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి. వి. రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ రోజు ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జరుపుకుంటారు. అందులో భాగంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ,విద్యార్థులచే సైన్స్ ఫెయిర్ నిర్వహించింది. రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఎగ్జిబిట్ తో సహా నూతన పోకడలు కలిగిన వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లు, సైన్స్ నాటికలు, సైన్స్ సంతలు ,వివిధ రకాల నృత్య ప్రదర్శనలు నిర్వహించి ఆద్యంతం పాఠశాల ఆవరణలో సర్వాంగ సుందరంగా సైన్స్ విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ నేటి ప్రస్తుత పరిస్థితుల్లో మనిషికి, సైన్స్ కు అవినాభావ సంబంధం ఉందని ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక విషయాలపట్ల సద్భావన కలిగి ఉండి సమాజానికి ఉపయోగపడే సమస్యల సాధనను సైన్స్ పరిజ్ఞానంతో ఆవిష్కరించి కొత్త ఒరవడిని సృష్టించి గొప్ప శాస్త్రవేత్తలు కావాలని భారత దేశ ఔన్నత్యాన్ని నలుమూలలా తెలియజేయాలని అందుకు పాఠశాల నుండే బీజం పడాలని ,సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని ఉన్నత విలువలు పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి , గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ప్రిన్సిపల్ మధుకర్, సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాకేష్,కావ్య, సంతోష్, శ్రీవిద్య ఇతర ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

మల్హర్, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూరు గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఉప సర్పంచ్ లాకావత్ సవేందర్, వార్డ్ సభ్యురాలు లక్ష్మి, సమ్మయ్య, శిలా నాయక్, ఉజ్య నాయక్, రవి, తిరుపతి, ఉమేష్, రాజేందర్,రవి, సిద్దుపాల్, ప్రకాష్, సమ్మయ్య, కమల, అమృత, కైక, పద్మ, చిన్నమ్మక్క బంజారా సోదరులు పాల్గొన్నారు.



## అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పీర్ల కృష్ణ బాబు కు ఘన సన్మానం



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం పరిధిలో ఏజిహెచ్ఎస్ చిరుతపల్లి పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆహ్వానం మేరకు అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పీర్ల కృష్ణ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మోటివేషనల్ స్పీచ్ ఇవ్వడం జరిగింది. వారికి ప్రోత్సాహంగా పాఠశాల టాపర్గా వచ్చిన విద్యార్థికి 5116 రూపాయలను ప్రకటించడం జరిగింది. అలాగే పాఠశాల నుండి మండల టాపర్ గా వచ్చిన విద్యార్థినికి 10116 రూపాయలను ప్రకటించడం జరిగింది. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శ్రీ పీర్ల కృష్ణ బాబు ని ఘనంగా సన్మానించడం జరిగింది.

# ప్రగతి లో ఘనంగా నేషనల్ సైన్స్ డే

## ఆకట్టుకున్న పలు ఎగ్జిబిట్స్



గీసుగొండ ఫిబ్రవరి28 మేజర్ న్యూస్ (సూర్య)జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకుని మండలంలోని మచ్చాపూర్ గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.5వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు సుమారు110 రకాల ఎగ్జిబిట్స్ ను రూపొందించారని పాఠశాల కరస్పాండెట్ చింతం శ్రీనివాసులు తెలిపారు.అందులో సమ్మక్క- సారలమ్మ,మన పండుగలు, మన సంస్కృతిని తెలియ ఆపరేషన్ సిందూర్, ఎనిమల్సెల్, ఫండమెంటల్ రైట్స్,ఎపికల్చర్,ఎఫక్ట్ ఆఫ్ ఏయిర్ పొల్యూషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, డైరెక్టర్స్ సచిన్,భరత్ చంద్ర ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా సైన్స్ జాతీయ దినోత్సవం

### తాడిచెర్ల పెద్దతూండ్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో

మల్హార్, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం అన్ని పాఠశాలల్లో నిర్వహించారు. మండల కేంద్రమైన తాడిచర్ల జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పలు విధాల సైన్స్ ప్రయోగాలను, క్విజ్ పోటీలు, ఎస్సే రైటింగ్ నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు ప్రదానోపాధ్యాయులు తిరుపతి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను కోరడం జరిగింది ఈ సందర్భంగా





విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు అభినందించారు రాష్ట్రస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో 5, 6 స్థానాలను సాధించిన ఎండి షైలానీ, బి సిరి చందనను అలాగే గైడ్ టీచర్స్ వి. కుమారస్వామి, బి వెంకటేశ్వర్లను ప్రదానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కుమారస్వామి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు జయ భాస్కర్, జగన్ నాయక్, శివలింగం, స్వర్ణలత, పూర్ణచందర్, శ్రీధర్, సరస్వతి, రాజేందర్, మహేష్, వినోద్, పెద్దతూండ్ల ఇంచార్జి ప్రదానోపాధ్యాయులు మానస, ఉపాధ్యాయులు సిహెచ్ శర్మ, ఎండి యాకుపాష, సుజాత, గోపి నాయక్, చంద్రప్రకాశ్ , ఓఎస్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలోఘనంగా సైన్స్ ఫెయిర్ డే

మహాదేవపూర్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య : మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థుల సృజనాత్మ కతను చాటిచెప్పారా 110 ప్రాజెక్టులను విద్యార్థులు ఈ సందర్భంగా ప్రదర్శిం చారు. పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ ఆవిష్కరణ రామన్ ఎఫెక్ట్ ను స్మరించుకోవడం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ డే జరుపుకోవడమని ఆయన





అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి సృజనాత్మకతను ప్రోత్సహించడం మరియు విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ జె.రవి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

కాటారం, ఫిబ్రవరి 28, మేజర్ సూర్య న్యూస్: వార్డు సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తే గ్రామపంచాయతీలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని ఎంపీడీవో అడ్డూరి బాబు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫిబ్రవరి 24 వ తేదీన ప్రారంభమైన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. మండలంలోని మొదటి విడతగా 12 గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 104 మంది వార్డు సభ్యులకు విధులు, బాధ్యతలు, పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్ర పై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించడం, నిధుల వినియోగం ప్రజా సమస్యల పరిష్కారం , పారిశుద్ధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు పేర్కొన్నారు. అనంతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి ఓ టి లు శ్రీనివాస్, రాజశేఖర్, దేవేందర్, మహేష్ తదితరులు ఉన్నారు.







## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు



మహాదేవపూర్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలో తొమ్మిది గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మొదటి విడతగా ఐదు రోజుల శిక్షణా శనివారంతో ముగిసాయి. ఈశిక్షణా ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ కోట రాజబాబు మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా భాను హాజరైనారు.ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ గ్రామల అభివృద్ధికి వార్డు సభ్యులు తోడ్పాటును అందించాలని ఆయన సూచించారు. ప్రజలకు మంచిపాలన అందించాలని ఆయన అన్నారు. అనంతరం శిక్షణా తరగతులకు హాజరైన వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకుడు శ్రీధర్ బాబు. ఆయా గ్రామాల వార్డు సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

### సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో

## తాడిచర్ల విద్యార్థి ప్రతిభ

### చిందం గౌతమ్ ప్రభంజనం

### జిల్లా ఫస్ట్, స్టేట్ 4వ ర్యాంక్

మల్హార్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య :జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మల్హారావు మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన చిందం గౌతమ్ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (అఐఖిఖిఉఉ) 2026 ఫలితాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పరీక్షలో గౌతమ్ రికార్డు స్థాయి ర్యాంకులతో



గ్రామానికి మరియు జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ముచ్చటగా మూడు అగ్రశ్రేణి ర్యాంకులు కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్లో విద్యనభ్యసిస్తున్న గౌతమ్, తన కఠిన శ్రమతో మూడు స్థాయిల్లోనూ అత్యుత్తమ ర్యాంకులు సాధించారు జిల్లా స్థాయిలో: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనే మొదటి (1ట) ర్యాంక్ సాధించి జిల్లా టాపర్గా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4వ ర్యాంక్ కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో: ఆల్ ఇండియా లెవల్లో 240వ ర్యాంక్ సాధించి తన మేధస్సును చాటారు.

**తల్లిదండ్రులు మరియు పాఠశాల హర్షం:**

తాడిచర్ల గ్రామానికి చెందిన చిందం భాస్కర్ – హాసిని దంపతుల కుమారుడైన గౌతమ్, చిన్నతనం నుంచే చదువులో చురుగ్గా ఉంటూ ఈ ఘనత సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. గౌతమ్ విజయం పట్ల ఆదర్శ హైస్కూల్ కరెస్పాండెంట్ కార్తీక్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే జాతీయ స్థాయి పరీక్షల్లో అగ్రస్థానంలో నిలవగలరని గౌతమ్ నిరూపించాడని ఆయన కొనియాడారు.

# కొమ్మాల జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలి



### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### ఈస్ట్ జోన్ డిసిపి - అంకిత్ కుమార్

### పలు పార్టీ నాయకులతో డిసిపి సమీక్షా సమావేశం

గీసుగొండ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)ఈ నెల 3నుండి జరగనున్న శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి జాతరను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ పలు పార్టీ నాయకులకు సూచించారు.శనివారం గీసుగొండ,దుగ్గొండి,నర్సంపేట మండలాలకు చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతి నిధులతో వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ... జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.హోళీ పండుగ రోజు పలు రాజకీయ పార్టీల ప్రభ బండ్ల శోభాయాత్రలకు సంబంధించి పాటించవలసిన విధి విధానాలు,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు,రహదారుల వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.రోడ్లపై వెళ్తున్న వాహన దారులకు,దర్శనానికి వచ్చే భక్తులకు,నర్సంపేట నుండి వరంగల్ వైపు ప్రయాణించే వారికి ఎలాంటి ఆటంకం కలగకుండా ర్యాలీలు నిర్వహించు కోవాలని తెలిపారు.నియమ నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏసిపి లు మామునూరు వెంకటేష్,నర్సంపేట రవీందర్ రెడ్డి,సీఐలు గీసుగొండ విశ్వేశ్వర్,దుగ్గొండి సాయి రమణ, నర్సంపేట శ్రీనివాస్,గీసుగొండ తహసీల్దార్ రియాజుద్దీన్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



### ఉద్యోగస్తులకు 13 నెలల జీతం వస్తే టీచర్స్ కు

## 12 నెలల జీతమే వస్తుంది

### టీపీయూఎస్ ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాంకుడోత్ జ్యోతి, గోనే రవీందర్





ములుగు ఫిబ్రవరి 28, (మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక లోని కొన్ని అంశాలు ఆక్షేపనీయం టీపీయూఎస్.నిన్న తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో కొన్ని అంశాలను ఆక్షేపిస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాంకుడోత్ జ్యోతి గోనే రవీందర్ ఒక ప్రకటనను విడుదల చేశారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం లో ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పిన అంశం వల్ల ఉపాధ్యాయులను మనో వేదనకు గురిచేసి సమాజంలో చులకన చేసే విధంగా ఉన్నదని అన్నారు.మిగతా ఉద్యోగస్తులకు 13 నెలల జీతం వస్తే టీచర్స్ కు 12 నెలల జీతమే వస్తుంది.అది కూడా బోనసులు వగైరా ఏమీ ఉండవు. కొన్ని దేశాలలో కలెక్టర్ల కన్నా ఉపాధ్యాయులకు ఎక్కువ వేతనాలు ఉన్నాయనే అంశాన్ని కమిషన్ గుర్తించాలని కోరారు. ఇంజనీరింగ్ కాలేజీలలో ఇంటర్ లో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రవేశాన్ని కల్పించా లన్న ప్రతిపాదన వల్ల కార్పొరేట్, ప్రైవేట్ విద్యార్థులకే లాభం చేకూరుతుంది. ఉత్తీర్ణత శాతాన్ని 35 శాతం నుండి 45 శాతానికి పెంచడం వల్ల ప్రభుత్వ బడులు, కళాశాలలో డ్రాప్ అవుట్ పెరిగే అవకాశం ఉన్నది. నర్సరీ నుండి ఇంగ్లీష్ మీడియం బోధించాలన్న ప్రతిపాదన వల్ల విద్యార్థులు మాతృ భాషకు దూరమయ్యే అవకాశం ఉన్నది. మేధావులు సూచించిన విధంగా ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలి. ఇంటర్ బోర్డును పాఠశాల విద్యలో విలీనం చేసి డైరెక్ట్ గా ఇంటర్ రెండవ సంవత్సరంలోనే బోర్డు పరీక్ష నిర్వహించాలని సూచించిన ప్రతిపాదన వల్ల విద్యార్థులు పదవ తరగతిని, ఇంటర్ మొదటి సంవత్సరాన్ని తేలికగా తీసుకోవడం వల్ల జాతీయస్థాయి పరీక్షలలో తెలంగాణ విద్యార్థులు వెనుకబడే అవకాశం ఉన్నది. కావున ప్రభుత్వము విద్యా కమిషన్ సూచించిన ప్రతిపా దనలలో ఆమోదయోగ్యమైనవి, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యా ర్థుల కు ఉపయోగంగా ఉన్నవి మాత్రమే అమలు చేయాలని. రేషనైలజేషన్ జి ఓ . 25 ను సవరించాలని మారుమూల గ్రామాల్లోని పాఠశాలలను రక్షించాలని,వచ్చే బడ్జెట్లో పిఆర్సి ప్రతిపాదన ఉండాలని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ములుగు జిల్లా శాఖ ప్రభుత్వాన్ని కోరుచున్నది.

# రాయపర్తి గురుకులంలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

### విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన ప్రిన్సిపల్ సరిత

రాయపర్తి 28 మేజర్ న్యూస్ సూర్య: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో సైన్స్ దినోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వాటితో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత మాట్లాడుతూ సైన్స్ అనేది నిత్యజీవితంలో చాలా అవసరం అని విద్యార్థులలో సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు కొత్త ఆలోచనలను, ప్రయోగాత్మకంగా రూపకల్పన చేస్తూ నూతన ఆవిష్కరణలకు బాటలు వేసేలా ప్రయత్నాలు కొనసాగాలని సూచించారు. గొప్ప శాస్త్రవేత్తల జీవిత చరిత్రల పుస్తకాలను





చదవాలని, వారి ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులలో కొత్త ఆవిష్కరణను శ్రీకారం చుట్టేలా బోధన అభ్యాసన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు సరికొత్త ఆలోచనతో ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రయోగాలను ప్రదర్శించారు. అందులో ముఖ్యంగా డ్రోన్,సోలార్ పవర్ స్ట్రీట్ లైట్, జ్ఞానేంద్రియాల నమూనా మరియు సోలార్ సిస్టం,నమూనా డిఎన్ఏ, టెలిస్కోప్ ప్రదర్శన, సైన్స్ మ్యాగజైన్స్,వివిధ శాస్త్రవేత్తల జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శించారు. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# వాహనాలు నడిపే డ్రైవర్లకు
# కంటిచూపే అత్యంత కీలకం



## జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

మహబూబాబాద్ సూర్య (ప్రతినిధి, ఫిబ్రవరి 28మేజర్ న్యూస్): వాహనాలను నడిపే ప్రతి డ్రైవర్కు స్పష్టమైన కంటిచూపు అత్యంత అవసరమని, కంటిచూపు లోపాలు రోడ్డు ప్రమాదాలకు ఒక ప్రధాన కారణమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు.శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్లో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అగర్వాల్ హాస్పిటల్ సౌజన్యంతో లారీ, ఆటో, డీసీఎం, గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్లు తమ కంటి చూపును తరచుగా పరీక్షించుకోవడం ద్వారా కంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు.వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను






కచ్చితంగా పాటించాలని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,అధిక వేగం,నిర్లక్ష్యపు మరియు ర్యాష్ డ్రైవింగ్ను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు.అంతేకాకుండా వాహనాలలో అధిక లోడ్తో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు.ప్రత్యేకంగా లారీ డ్రైవర్లు మరియు ఎక్కువ దూరం వాహనాలు నడిపే డ్రైవర్లు నిద్రమత్తు వచ్చినప్పుడు వెంటనే వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో ఆపి కొంతసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత మాత్రమే ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు.అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడపడం తీవ్రమైన ప్రమాదాలకు కారణమవుతుందని అన్నారు.ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ జర్నలిస్టులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ అడ్మిన్ గంద్రతి మోహన్,కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు క్రాంతి కిరణ్, రమేష్ బాబు,కరుణాకర్, నరేష్, పోలీస్ సిబ్బంది, డాక్టర్ అగర్వాల్స్ వైద్య సిబ్బంది, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏవీఎస్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

గీసుగొండ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ సైన్స్దినోత్సవ వేడుకలు మండలంలోని స్తంభంపల్లి ఏవీఎస్ స్కూల్లో శనివారం ఘనంగా జరిగాయి.పాఠశాల విద్యార్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్,గణితావిష్కరణలను ప్రదర్శించారు.తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్టు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ ఎంఈఓ రవీందర్ పాల్గొని సైన్స్ ఎగ్జిబిట్స్ ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవీందర్ మాట్లాడుతూ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్ ' ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. మీఆయన పరిశోధనకు 1930లో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు.తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం


## శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్



హన్మకొండ, ఫిబ్రవరి 28: మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండలోని నక్కలగుట్టలో గల శ్రీ చైతన్య పాఠశాల హనుమకొండ-1 బ్రాంచిలో భారతరత్న సి.వి రామన్ జయంతి సందర్భంగా శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తాము తయారుచేసిన ఎగ్జిబిట్స్ పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు.విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫిజిక్స్ డిపార్ట్మెంట్ డాక్టర్ జి. మంజుల, స్కూల్ ప్రిన్సిపల్ సీమ ప్రారంభించారు. విద్యార్థులు మొత్తం 140 ఎగ్జిబిట్స్ తయారుచేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించి, అవి తయారుచేసిన విధానం మరియు మనకు ఉపయోగపడే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తాము తయారుచేసిన ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే సైన్స్ పట్ల మంచి అవగాహన, ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలని, బాల్యం నుండే దేశానికి,సమాజానికి ఉపయోగపడే యంత్రాలు తయారు చేసి ,బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ,ఏజీఎం చేతన్ , ఆర్ ఐ మనోహర్ , జోనల్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ సీమ, డీన్ సుప్రియ, ప్రైమరీ ఇన్చార్జి అనిత మరియు సైన్స్ ఉపాధ్యాయులు దత్తవాసు, జీవన్, నరేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ప్రతిభను వెలికితీసేందుకే విజ్ఞాన ప్రదర్శన

### తహసీల్దార్ కె రవి కుమార్




మల్హార్, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకే విజ్ఞాన ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ఎంతగానో దోహద పడుతుందని మండల తహసీల్దార్ కె రవి కుమార్ అన్నారు. శనివారం మండలంలోని దుబ్బపేట కెజీబీవి బాలికల పాఠశాల నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనను వీక్షించారు. అనంతరం సైన్స్ ల్యాబ్ నిర్వాహనను, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అమలవుతోందో లేదో నిర్ధారించుకున్నారు. వసతి గృహాల పరిసరాలను పరిశీలించారు. ఈక్రమంలో కేజీబీవి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కౌలు భూమి వివాదం హింసాత్మకం!

## - అన్నదమ్ముల మధ్య ఘర్షణ పలువురికి తీవ్ర గాయాలు
## - న్యాయం చేయాలంటూ రోడ్డుపై బాధితుల ఆందోళన







భీమదేవరపల్లి, (ఎల్కతుర్తి) ఫిబ్రవరి 28(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథపురం గ్రామంలో కౌలు భూమి వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కస్తూరి రాజయ్య, కస్తూరి కొమురయ్య అనే అన్నదమ్ముల మధ్య సుమారు నాలుగు ఎకరాల భూమి సాగు హక్కులపై గత కొన్ని రోజులుగా విభేదాలు కొనసాగుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ భూమిని ఎవరు సాగు చేయాలన్న అంశంపై పలుమార్లు మాటల తగాదాలు జరిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి వివాదం మరింత ముదిరి, ఒక వర్గానికి చెందిన వారు మరో వర్గం ఇంటి వద్దకు వెళ్లి వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. ఈ క్రమంలో రాజయ్య కుటుంబ సభ్యుల ఇంటిపై దాడి చేసి, కారంపొడి చల్లి కర్రలతో పరస్పరం దాడి చేసుకున్నట్లు బాధితులు ఆరోపించారు. ఘటనలో రాజయ్య కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడగా, కొందరికి తల, చేతులు, శరీర భాగాల్లో గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. హరికృష్ణ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై రాజయ్య కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి ఇరువర్గాల వివరాలు సేకరించారు. ప్రాథమిక సమాచారం ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తకుండా పోలీసులు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా, దాడిలో గాయపడిన బాధితులు ఎల్కతుర్తి పోలీస్‌స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. తమపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఎన్‌ఎంఎంఎస్ కు ఎంపికైన విద్యార్థులు








భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28(మేజర్ న్యూస్ సూర్య): నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షలో పీఎం శ్రీ జడ్పీహెచ్‌ఎస్ గట్లనర్సింగాపూర్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు డోరి రమేష్ శనివారం తెలిపారు. పాఠశాలకు చెందిన యు. రిషిత, కె. నాగేశ్వరి, ఎం. ప్రణవి, పి. యోగేష్, జి. విన్సీ, వి. అనుదీప్‌లు స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో 2008లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన 8వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తారని, 9 నుంచి 12వ తరగతి వరకు విద్యను కొనసాగించేందుకు తోడ్పడడం దీని ప్రధాన లక్ష్యమని వివరించారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ కుమార్, స్రవంతి, షహనా, లక్ష్మణ్, నవీన్ కుమార్, గణిత ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి చేసిన కృషి ప్రశంసనీయం అన్నారు. ఈ విజయంతో పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను గ్రామ ప్రజలు అభినందించారు.

## నూతన కలెక్టర్ స్నేహశబరిష్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



మహబూబాబాద్ టౌన్, మార్చి 01, మేజర్ న్యూస్(సూర్య): స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ని జిల్లా జేఏసీ చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర డైరీని మరియు క్యాలెండర్ ని కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది అలాగే బోకేతో వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది వారు మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమల్లో ముందుండి జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని కోరినారు అలాగే ఉద్యోగుల కు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని తెలిపినారు కలెక్టర్ గారికి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ బ్రహ్మచారి జిల్లా కోశాధికారి మైసరోహిత్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉషారాణి రమ్య సురేష్ వీరు పురుషోత్తం వెంకటేశ్వరరాజు శారద సుస్మిత ప్రసన్న నీలిమ మానస తబస్సు అక్బర్ అరుణ్ కుమార్ అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఉపాధ్యాయులైన వేళ

### - ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు



నెల్లికుదురు ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్(సూర్య) పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల ఉపాధ్యాయులైన వేళఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు. మండలంలోనిశ్రీరామగిరి గ్రామ ఎం పి యు పి ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగాఅంగోతు సాత్విక,మండల విద్యాశాఖ అధికారిగా ఆరేపల్లి చరణ్ తేజ్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు చక్కని వేషధారణ తో,బోధన సామాగ్రిని ఉపయోగించి బోధన చేశారు. అనంతరంపాఠశాల ప్రధానోపా ధ్యాయులు బొమ్మరాతిసాయిలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థి దశలోనే ఉన్నతమైన ఆశయాలను ఏర్పరచుకొని ఆ దిశగా కృషిచేసి తమ కలలను సాకారం చేసుకోవాలని అన్నారు. బెస్ట్ టీచర్స్‌కి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆలూరి విలియమ్స్, భాగ్యమ్మ, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, కొత్త నర్సింహా రెడ్డి,వీ. సుధాకర్, జక్కుల మాధురి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతకు వేదికగా 'సైన్స్ క్వెస్ట్'



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28(మేజర్ న్యూస్ సూర్య): జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీఎం శ్రీ జడ్పీహెచ్‌ఎస్ గట్ల నర్సింగాపూర్‌లో ఐఏయూవైఎస్‌ఏ ఫౌండర్ చైర్మన్ ఎస్పీ మాస్ట్రో ఆధ్వర్యంలో "సైన్స్ క్వెస్ట్" కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఏయూవైఎస్‌ఏ అధ్యక్షుడు తిరుమల రిషి మాట్లాడుతూ. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జట్టు భావన, సమన్వయం, జ్ఞాపకశక్తి, సృజనా త్మకత పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలి పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి సైన్స్ క్వెస్ట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ భాగ్యలక్ష్మి, అశోక్ కుమార్, కోర్ కమిటీ సభ్యుడు వంశీ, పేరెంట్స్ కమిటీ అడ్వైజర్ మొగిలి, ఐఏయూవైఎస్‌ఏ సభ్యులు జయతేజ, అంజిరెడ్డి, నిహారిక, లిఖిత, విద్యాప్రియ, నవ్య, పూర్ణ, శ్రావణి, సింధు, సౌజన్య పాల్గొన్నారు.

# వాణి హైస్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




బచ్చన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్( సూర్య) : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వాణి హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు చేసి ప్రదర్శించడం జరిగింది. ఇందులో విద్యార్థులు తయారు చేసిన రోబో లు పలువురిని ఆకర్షించడం జరిగింది. అలాగే కృత్రిమ వాషింగ్ మిషన్, బయో గ్యాస్ ప్లాంట్, తదితర 50 రకాల సైన్స్ ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు, ఈ సైన్స్ ప్రాజెక్టులు తయారు చేయటం ద్వారా పిల్లలలో సృజనాత్మక శక్తి పెరుగుతుంది. పిల్లలకు చదువుతోపాటు ఇలాంటి ప్రాజెక్టులు తయారు చేయటానికి టీచర్లు అవగాహన కల్పించటం వలన పిల్లలలో సైన్స్ పట్ల ఆసక్తి పెరగటమే కాకుండా సృజనాత్మకత వృద్ధి చెందుతుంది. ఈ ప్రదర్శనను తల్లిదండ్రులు పెద్ద మొత్తంలో వచ్చి వారి పిల్లలు తయారుచేసిన వివిధ రకాల ప్రాజెక్టులను తిలకించి ఆనందించారు, ఇలాంటివి యాజమాన్యం ప్రోత్సహించడం వలన వారి పిల్లలలో సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని మరియు యాజమాన్యం యొక్క కృషిని అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత మాట్లాడుతూ విజ్ఞానం అంటే కేవలం తరగతి గదిలో చదివే విషయం మాత్రమే కాదు,అది ఆలోచించే విధానం, ప్రశ్నించే స్వభావం,పరిశీలించే అలవాటు, సత్యాన్ని అన్వేషించే ప్రక్రియ. అందుకే మేము గత సంవత్సరం వాణి హై స్కూల్ లో రోబోటిక్ సైన్స్ ప్రవేశపెట్టాం.రోబోలను తయారు చేసే ప్రక్రియను విద్యార్థులకు బోధించి వారితో రోబోలను తయారుచేయించాం, బిటెక్ లో చదువాల్సిన అంశాన్ని 5 వ తరగతి నించే బోధిస్తున్నాము, అందువల్లనే ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు మా స్కూల్ లో రోబోలను తయారు చేయగలుగుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలసైన్స్ ఉపాధ్యాయురాళ్లు స్వాతి, మౌనిక మరియు ఉపాధ్యాయులు షారూక్, బాబు, వినయ్, శశికళ, సంధ్య, పర్వీన్, స్వప్న, శ్రీలత, శ్వేత, హైమవతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్,ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు

**- సైన్స్ మనిషి జీవితంలో ఒక భాగం**
**- ప్రధానోపాధ్యాయుడు కొమ్మవరపు కృష్ణయ్య**







దంతాలపల్లి, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం దాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం, టైలర్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సైన్స్ దినోత్సవం ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న మన దేశంలో జాతీయ సైన్స్‌దేను జరుపుకుంటామని,భారతదేశానికి గర్వకారణమైన శాస్త్రవేత్త, సర్.సివి.రామన్. జన్మదినం సందర్భంగా జరుపుకుంటామని అన్నారు.సైన్స్ అనేది కేవలం పాఠ్యపుస్తకాలలో ఉన్న విషయం మాత్రమే కాదు,మన రోజు వారి జీవితంలో,ప్రతి అడుగులో సైన్స్ ఉంది.విద్యుత్,మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు,వైద్యం,రవాణా, ఇవన్నీ సైన్స్ వల్లే సాధ్యమయ్యాయని ,సైన్స్ మనకు ప్రశ్నించడం నేర్పుతుంది.ఎందుకు? ఎలా? అనే ఆలోచనలే శాస్త్రీయ దృక్పథానికి పునాది, మీలో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా పరిశోధన చేయాలని,కొత్త విషయాలు తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు.హైడ్రాలిక్ జెసిబి,డిసి,మోటార్, వర్కింగ్ మోడల్, రెస్పిరేటరీ సిస్టం,హార్ట్ ఫంక్షన్ మోడల్,కెమికల్ ఫ్యాక్టరీ, రూమ్ టెంపరేచర్ కంట్రోలర్, బజ్జీ వైర్ గేమ్,ఇలా పిల్లలతో ఎన్నో సైన్స్ ప్రయోగాలు చేయించిన భౌతిక శాస్త్రం టీచర్ గుర్రం స్వప్న, బయాలజీ ఉపాధ్యాయులు కొత్తపల్లి రమేష్ లకు, అభినందనలు తెలిపారు.అలాగే మరో దినోత్సవం టైలర్స్ డే గురించి మాట్లాడుతూ అమెరికన్ పౌరుడు,కుట్టు యంత్రాల ఆవిష్కర్త సర్ విలియం ఏలియస్ పోవే జన్మదిన పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న టైలర్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని,టైలర్స్ అంటే కేవలం బట్టలు కుట్టే వ్యక్తి మాత్రమే కాదు.అతను ఒక కళాకారుడు, సృజన శీలి, మన ఆలోచనలు అభిరుచులను వ్యక్తిత్వాన్ని బట్టల రూపంలో అందంగా తీర్చిదిద్దే వ్యక్తి. క్రాఫ్ట్, టైలర్ టీచర్ మాధవి జాంగియా,జుబ్బా,పెట్టీకోట్,టాప్, శారీలంగా,బ్లౌజ్,యూనిఫామ్స్ఫ్రాక్, ఫ్రాక్,దిండుగలేబు,మొదలగు అలంకరణ వర్క్ మోడల్స్ పిల్లలచే తయారు చేయించడం చాలా బాగుంది. మాధవి కి అభినందనలు.తెలుపుతూ అలాంటి ..వర్క్ కళాఖండాలను తయారు చేయించడం, పిల్లలతో మమేకం కావడం క్రాఫ్ట్ టీచర్ కే చెల్లుతుంది అని కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలోను, సైన్స్ బొమ్మలు ముగ్గుల రూపంలో వేసి తమ ప్రతిభ చాటారు. తమ ప్రతిభ సాటిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్వప్న, రమేష్, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి, రిషిత, విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







# సైన్స్అండ్ టెక్నాలజీలో విద్యార్థులు ముందుండాలి

**- మహబూబాబాద్ జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ పి.రత్నకుమారి**

**- ఘనంగా సైన్స్ డే వేడుకలు**





మరిపెడ,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్(సూర్య):విద్యార్థులు సైన్స్, టెక్నాలజీపై ఆసక్తి చూపాలని,ఆధునిక కాలంలో సైన్స్‌పై అవగాహన పెంచుకొని పరిశోధనల వైపు దృష్టి సారించాలని మహబూబాబాద్ జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ పి.రత్నకుమారి అన్నారు. తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ బాలుర డిగ్రీ కళాశాల మరిపెడలోని వివిధ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కె ఉమారాణి అధ్యక్షతన శనివారం సైన్స్ డే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక ప్రాజెక్ట్ లు, ప్రయోగాలు చేసి అలరించారు.కామర్స్ విద్యార్థులు సైతం టెక్నాలజీని ఉపయోగిస్తు డిజిటల్ సేవింగ్స్ చేసే విధానం లాంటి విషయాలు అద్భుతంగా వివరించారు. ఈ వేడుకకు పి.రత్నకుమారి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు.పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫిట్స్ ప్రదానం చేశారు. అదేవిధంగా కళాశాల ఆధ్వర్యంలో ఇటీవల అనేపురం గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం విజయవంతం చేసినఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.ప్రచేతన్,ఎన్ఎస్ఎస్ సభ్యులు పి.యాకుబ్, స్వప్న కుమారి, దీపికలను అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ హాజరై విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయశాంతి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. సరిత,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- ఎస్సై పిల్లల రాజు**



దంతాలపల్లి, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య):రోడ్డు భద్రత నియమ,నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు అన్నారు.అరైవ్ అలైవ్ ప్రోగ్రాంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం పోలీస్ స్టేషన్లో ద్విచక్ర వాహనదారులు,ఆటో డ్రైవర్లు,ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.దేశంలో ప్రతి ఒక్క నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా,ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం వాటిల్లుతుందన్నారు. రోడ్డుపై వాహనాలు నడిపే వారు మద్యం సేవించకుండా నియమ నిబంధనలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన వాహన ప్రమాణాలు పాటిస్తూ, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ జన్నయ్య, రామారావు, వెంకటేశ్వర్లు,పోలీసు సిబ్బంది,స్థానిక డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం






కొడకండ్ల,ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య) : శనివారం ప్రాథమిక పాఠశాల కొడకండ్లలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు అనేక రకరకాలైన యంత్రాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారత ప్రముఖ శాస్త్రవేత్త సి. వి రామన్ "రామన్ ప్రభావం" అనే గొప్ప ఆవిష్కరణను ప్రపంచానికి తెలియజేశారు. ఈ మహత్తరమైన ఆవిష్కరణకు ఆయనకు నోబెల్ బహుమతి లభించింది. అందుకే ఈ రోజును జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. విజ్ఞానం మన జీవితంలో చాలా ముఖ్యమైనది. మనం ఉపయోగించే విద్యుత్ దీపాలు, ఫోన్లు, కంప్యూటర్లు, వాహనాలు –ఇవన్నీ శాస్త్రవేత్తల కృషి ఫలితమే. శాస్త్రం లేకపోతే మన జీవితం చాలా కష్టంగా ఉండేది. మన భారతదేశంలో అనేక గొప్ప శాస్త్రవేత్తలు ఉన్నారు. ఏపిజె అబ్దుల్ కలాం భారత దేశాన్ని క్షిపణి శక్తిగా మార్చారు. అలాగే హోమి జె .బాబా అణు శక్తి అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరందరూ మనకు ఆదర్శప్రాయులు. విజ్ఞానం మనలో పరిశోధనాసక్తిని పెంపొందిస్తుంది. "ఎందుకు?", "ఎలా?" అనే ప్రశ్నలు అడగడం విజ్ఞానానికి మొదటి అడుగు. విద్యార్థులుగా మనం కూడా చిన్న చిన్న ప్రయోగాలు చేసి కొత్త విషయాలు నేర్చుకోవాలి. భవిష్యత్తులో మనలో నుండే గొప్ప శాస్త్రవేత్తలు పుట్టాలి. చివరిగా, విజ్ఞానాన్ని ప్రేమిద్దాం, శాస్త్రవేత్తలను గౌరవిద్దాం, కొత్త ఆవిష్కరణల కోసం కృషి చేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమేష్ వేణు కవిత వెంకటయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ద్వారా మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యం

– ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28(మేజర్ న్యూస్ సూర్య): జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమదేవరపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శిస్తూ వాటి పని విధానం, ఉపయోగాలను వివరించారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనలను ఉపాధ్యాయులు అభినందించారు. వంగర పీవీ రంగారావు బాలికల విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో సైన్స్‌కు విడదీయరాని సంబంధం ఉందని, మనం వినియోగిస్తున్న అన్ని సౌకర్యాలు శాస్త్రవేత్తల కృషి ఫలితమని తెలిపారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నప్పుడే సమాజంలోని మూఢనమ్మకాలను తొలగించ గలమన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక హనుమకొండ డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన దళిత జర్నలిస్టులు



గార్ల, 28 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన స్నేహా శబరీష్ ని శనివారం జిల్లా దళిత జర్నలిస్ట్ ల సంఘం మర్యాద పూర్వకంగా కలిసి, "బొకే" అందించి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ని కలిసిన దళిత జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్, సభ్యులు సిరిపంగి నాగేశ్వరరావు, ధర్మారపు శ్రీను, చింతకుంట్ల ఏకాంబ్రం, కొత్తపల్లి కిషోర్, వల్లపుదాసు సుధీర్ ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ డే





నర్సంపేట ఫిబ్రవరి 28, సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేటలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించిన టైలర్స్ డే ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్ అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ డే కుట్టు కళకు గౌరవం తెలిపే ప్రత్యేక దినోత్సవం మన రోజువారీ జీవితంలో దుస్తులు ఎంత అవసరమో చెప్పనక్కర్లేదు. కానీ ఆ దుస్తులు మనకు అందంగా, సౌకర్యంగా తయారయ్యే వెనుక ఉన్న శ్రమను మనం చాలాసార్లు గమనించము. ఆ శ్రమకు ప్రతీకగా నిలిచే వ్యక్తి టైలర్ (దర్జీ) కుట్టు కళను వృత్తిగా చేసుకుంటూ, మన అవసరాలకు తగినట్లుగా దుస్తులను రూపొందించే టైలర్లకు గౌరవం తెలపడానికి జరుపుకునే ప్రత్యేక దినమే టైలర్స్ డే (టైలర్స్ డే ). ఆధునిక కాలంలో టైలర్ల పాత్ర ఈరోజుల్లో రెడీమేడ్ దుస్తులు అందుబాటులో ఉన్నప్పటికీ, కస్టమ్ టైలరింగ్కు ప్రత్యేక గుర్తింపు ఉంది. మన శరీరానికి సరిపోయే విధంగా కుట్టించిన దుస్తులు వేసుకోవడం వల్ల కలిగే సౌకర్యం వేరే స్థాయిలో ఉంటుంది. ఆధునిక టైలర్లు కేవలం కుట్టు పనికే పరిమితం కాకుండా ఫ్యాషన్ డిజైన్, ప్యాటర్న్ మేకింగ్, ఎంబ్రాయిడరీ, స్టైలింగ్ సూచనలు ఇవన్నీ అందిస్తున్నారు. అందుకే టైలర్స్ డే అనేది ఈ నైపుణ్యాలన్నిటినీ గౌరవించే రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో.... ట్రైలర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రామగిరి రవి, పైతర్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిలు న్యాతిని రవి, కోశాధికారి రామగిరి రవి, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, కమిటీ సభ్యులు కర్ణ కృష్ణ, మధు, సంగ సత్యనారాయణ, సాయి బాబా, గట్ల రాంచందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మరిపెడ,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్(సూర్య):జిల్లా వ్యాప్తంగా ఈనెల 25 తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని కలెక్టర్ శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా,సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి,వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, త్రాగునీరు అందించాలని సూచించారు,సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో (18) పరీక్ష కేంద్రాల ద్వారా మొదటి సంవత్సరం 4158,రెండవ సంవత్సరం 4129, మొత్తం 8287 విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,ఈ రోజు (3822) మంది పరీక్షలకు హాజరు కాగా, (65) మంది గైజరయ్యారు. ఇప్పటికే పరీక్షల నిర్వహణపై ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ,సమావేశాలు నిర్వహించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసామని,ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్,సిట్టింగ్ స్క్వాడ్స్, ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష జరిగే సమయాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో వారి వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్.మదర్,మరిపెడ ఎమ్మార్వో కృష్ణవేణి,సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు

## శాస్త్ర విజ్ఞానం దైనందిన జీవితంలో కీలకపాత్ర..

– ఎంఈఓ కాలేరు యాదగిరి..




కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): శాస్త్ర విజ్ఞానం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ కొత్త ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. కేసముద్రం మండలం, పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్, వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించా రు. పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ప్రోత్స హించారు. అలాగే ఉపాధ్యాయులు అంజయ్య, గురునాథ రావు, హుస్సేన్, వెంకటగిరి, భాస్కర్ సత్యం, శ్రీనివాసరావు, రవికుమార్, భీముడు, వీరేందర్, భాగ్యలక్ష్మి, విజయచందర్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ధ్రువపత్రాలతో భూమి రీ అసైన్!

- అసైన్డ్ భూమి ఇతరుల పేరుకు మార్పిడి?
- పి.ఓ.టి చట్టం పేరుతో భూమి మార్పిడి చేశారని ఆరోపణలు
- తహసిల్దార్ కార్యాలయం ఎదుట బాధితురాలి ఆవేదన



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28(మేజర్ న్యూస్ సూర్య): తప్పుడు ధ్రువపత్రాలతో తమ కుటుంబానికి చెందిన అసైన్డ్ భూమిని ఇతరుల పేరుకు రీ అసైన్ చేశారని ఆరోపిస్తూ బాధితురాలు శనివారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన కుక్కమూడి రాజేశ్వరి కూతురు స్నేహలత తెలిపిన వివరాల మేరకు, గ్రామ శివారులోని సర్వే నంబర్ 340/10లో రాజేశ్వరి భర్త బాలయ్య పేరుపై మూడు ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. బాలయ్య 2015లో మృతి చెందడంతో ఆ భూమి వారసత్వంగా రాజేశ్వరికి సంక్రమించింది. అనంతరం తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ పాసు పుస్తకాన్ని కూడా జారీ చేసింది. అయితే 2019లో గ్రామానికి చెందిన మరొకరికి తప్పుడు ధ్రువపత్రాల ఆధారంగా అధికారులు భూమిని రీ అసైన్ చేశారని బాధితులు ఆరోపించారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూమిని ఇతరుల పేరుకు ఎలా మార్చారని ప్రశ్నించారు. పి.ఓ.టి చట్టం ప్రకారం సాదా బైనామా ఆధారంగా పంచనామా చేసి రీ అసైన్మెంట్ చేసినట్లు ఆర్టీఐ ద్వారా తెలుసుకున్నామని తెలిపారు. డిజిటల్ పాసు పుస్తకం జారీ అయిన తర్వాత కూడా భూమిని ఇతరులకు పట్టా చేయడం అధికారుల తప్పిదమేనని మండిపడ్డారు. 2020 నుంచి కలెక్టరేట్, మండల రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి చెందిన భూమిని తిరిగి తమ పేరుకు కేటాయించాలని బాధితురాలు స్నేహలత డిమాండ్ చేశారు.

# నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



నర్సింహులపేట ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్. మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం. శనివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లు సమ్మెట సమ్మయ్య గౌడ్,సోమారపు వీరస్వామి, జిల్లా ముఖ్య సలహాదారుడు ఆకుతోట సాయి కృష్ణ, నర్సింహులపేట మండలాధ్యక్షుడు బానోత్ లాలు, మరియు బానోత్ రమేష్, బయ్యారం మండల అధ్యక్షుడు కార్యదర్శులు, ఉద్యమకారులందరూ కలవటం జరిగింది.

# ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు

- సెయింట్ మేరీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం
- కరస్పాండెంట్ పసల విజయ - మరియన్న





దంతాలపల్లి,ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాలలో శనివారం కరస్పాండెంట్ పసల విజయ మరియన్న, ప్రధానోపాధ్యాయుడు మొగిలి అధ్యక్షతన జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవడం వల్ల భవిష్యత్తులో నుంచి విద్యావేత్తలుగా, శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదుగవచ్చని సూచించారు.కార్యక్రమంలో పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన మిట్టకొల మన్విత వర్షపు నీటి సంరక్షణ పై చేసిన ప్రాజెక్టు వర్క్ ఆకట్టుకుంది.రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ అనేది సహజమైన లేదా మానవ నిర్మిత పరివాహ ప్రాంతాలైన పై కప్పులు, కాంపౌండ్లు ,కొండవాలులు, రాతి ఉపరితలాలు లేదా కృత్రిమంగా మరమ్మత్తు చేయబడిన ఇంపర్వియస్ లేదా సెమీ పేర్వియాస్ ఉపరితలాల నుండి ప్రవహించే వర్షపు నీటిని నిలువచేసి ఉపయోగించే విధానాన్ని మన్విత వివరిస్తూ నీటి ప్రాముఖ్యత తెలిపింది. 1వ తరగతి చదువుతున్న మిట్టకోల సుశాంత్ హెల్తీ ఫుడ్, ఆన్ హెల్తీ ఫుడ్ గురించి ప్రాజెక్టు వర్క్ చేసి ఆహారం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించాడు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

- విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి
- ప్రధానోపాధ్యాయుడు యాకయ్య





దంతాలపల్లి,ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు యాకయ్య అధ్యక్షతన జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవడం వల్ల భవిష్యత్తులో నుంచి విద్యావేత్తలుగా, శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదుగవచ్చని సూచించారు. కార్యక్రమంలో 30 మందికి పైగా విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది.వాటిలో మొదటి బహుమతి హర్షవర్ధన్ (సోలార్ సిస్టం) రెండవ బహుమతి సహస్ర (నీటి శుద్ధీకరణ) లు గెలుపొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, కృష్ణ, శ్రావణి, రోజా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బండారు నరేందర్ ను సన్మానించిన మండల విద్యాశాఖ..



కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ వారిచే ఇటీవల నిర్వహించిన గణితం సెమినార్ కు కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు బండారు నరేందర్ ఎంపికయ్యారని కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి తెలిపారు.ఈ నేపథ్యంలో శనివారం బండారు నరేందర్ ను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మ్యాథ మెటిక్స్ బిహైండ్ మిడ్ డే మీల్ రియలిస్టిక్ అప్రోచ్ టు లర్నింగ్ మ్యాథ మెటిక్స్ అనే అంశంపై హెచ్ఎం బండారు నరేందర్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించారని, మహబూబాబాద్ జిల్లా నుంచి ఒక్కరే గణిత శాస్త్రంలో ఎంపికైన గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు కావడం గమనా ర్హమని,మధ్యాహ్న భోజన పథకం లెక్కింపులో ఉన్న గణిత సూత్రాలను అన్వయించి, విద్యా ర్థులకు గణితం నేర్పించడంపై తను చేసిన వినూత్న ఆలోచనకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం విశేషమని, గణితాన్ని నిత్య జీవితాని కి అనుసంధానం చేస్తూ విద్యార్థుల్లో ఆసక్తిని విశ్లేషణాత్మక దృష్టిని పెంపొందించే ప్రయత్నం లో భాగంగా ఈ పరిశోధన పత్రం ఎంపిక చేయబ డిందని ఎంఈఓ కాలేరు యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్, తాళ్లపూస పల్లి, ఉప్పరపల్లి, కేసముద్రం విలేజ్,ఇంటికన్నె గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు బందెల రాజు, కోట కనకయ్య,కె.చంద్రశేఖర్,వి.రాజశేఖర్,శారదాబాయి, ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్, జ్యోతిబాఫూలే పాఠశాల ప్రిన్సిపాల్ బి.సుజాత, ఉపాధ్యా యులు బొల్లికండ ఉమారాణి, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ షేక్ ఖాదర్ పాల్గొన్నారు.

# ఎంపీయుపిఎస్ కొత్తగూడ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు






కొత్తగూడ ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండల కేంద్రంలోని ఎంపీ యుపిఎస్ కొత్తగూడ పాఠశాలలో జాతీయ సైన్స్ డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ రంగోలి, సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శన ,క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయు రాలు గుమ్మడి లలిత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది .విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సునిషిత పరిశీలల ద్వారా కొత్త ఆవిష్కరణలు చేయాలని కోరుతూ విద్యార్థులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, రమేష్, నామాల మోహన్, బేబీ మేడం, కల్తీ రాధిక, శంకర్ ,కే భరత్ పాల్గొన్నారు.

# వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటిచూపే అత్యంత కీలకం..

- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్..
- పోలీసు శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం..
- వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరం..





కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): వాహనాలను నడిపే ప్రతి డ్రైవర్‌కు స్పష్టమైన కంటిచూపు అత్యంత అవసరమని, కంటిచూపు లోపాలు రోడ్డు ప్రమాదా లకు ఒక ప్రధాన కారణ మని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా అగర్వాల్ హాస్పిటల్ సౌజన్యంతో లారీ, ఆటో, డీసీఎం, గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా. శబరీష్ కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ.. డ్రైవర్లు తమ కంటి చూపును తరచుగా పరీక్షించించు కోవడం ద్వారా కంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని సూచిం చారు. వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగం, నిర్లక్ష్యపు, ర్యాష్ డ్రైవింగ్‌ను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. అలాగే వాహనాలలో అధిక లోడ్‌తో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుం దని తెలిపారు. ప్రత్యేకంగా లారీ డ్రైవర్లు,ఎక్కువ దూరం వాహనాలు నడిపే డ్రైవర్లు నిద్రమత్తు వచ్చినప్పుడు వెంటనే వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో ఆపి కొంతసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత మాత్రమే ప్రయాణాన్ని కొనసాగిం చాలని సూచించారు. అలసటతో లేదా నిద్ర మత్తులో వాహనం నడపడం తీవ్రమైన ప్రమా దాలకు కారణమవు తుందని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ బాధ్యతా యుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించ వచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ జర్నలిస్టులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంద్రతి మోహన్, కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు క్రాంతి కిరణ్, రమేష్ బాబు,కరుణాకర్, నరేష్ ,పోలీస్ సిబ్బంది, డా. అగర్వాల్స్ వైద్య సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధమ ప్రాధాన్యం

- వార్డు కౌన్సిలరుతో కలిసి వార్డులో పర్యటించిన ఛైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



నర్సంపేట ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలరు పొన్నాల మనీషా-ప్రకాష్ తో కలిసి వార్డులో పర్యటించిన నర్సంపేట మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ , వైస్ ఛైర్మన్ గంధం నరేందర్ గుప్తా అనంతరం ఛైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం తోపాటు వార్డుల సమగ్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందించడమే మా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వార్డు పర్యటనలో భాగంగా వార్డులోని ఎస్టీ హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడం జరిగిందన్నారు అదే విధంగా ఇటీవల వార్డులో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగింది స్థానిక కౌన్సిలర్ మనీషా-ప్రకాష్ వార్డు పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు అదనంగా ఇవ్వాలని కోరారని వార్డులో సైడ్ కాలులతో పాటు సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని మా దృష్టికి నేడు తీసుకురావడం జరిగిందని త్వరలోనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి వార్డుకు అవసరమైన ఇంద్రమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణాలు చేపట్టి వార్డు ప్రజల సమస్యను తీరుస్తామన్నారు మున్సిపల్ అధికారులు సిబ్బంది సహకారంతో పారిశుధ్య సమస్య లేకుండా చేసి మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు నిరంతరము వార్డులో వార్డు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో పార్టీలకు అతీతంగా వార్డులను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, సానిటేషన్ ఎస్సై శ్యామ్, 22వ వార్డు కౌన్సిలర్ బాణాల ప్రసన్న-శ్రీనివాస్, ఓబీసి జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ ఎంపీటీసీ దారంగుల కొమురయ్య, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసు స్వామి, వరంగంటి కుమార్, విష్ణు, జగదీశ్వర్, సురేందర్, తొండల శ్రీను, నాగరాజు, జన్ను శ్రవణ్, నమైండ్ల రమేష్, దండుగుల విజయ్, అశోక్ , జంగా సాయి, వార్డు ఆఫీసర్లు, వార్డు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



## రైతులను ఇబ్బంది కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



మరిపెడ,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్(సూర్య):ఎన్నో ఏళ్లుగా గిరిజన రైతులు నడిచే దారిని మూసివేసి, ఇబ్బందులు కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన నీలికుర్తి గ్రామ రెవెన్యూ పరిధిలోని భజన తండా గిరిజన రైతుల దారిని పరిశీలించి మాట్లాడారు. రైతుల వ్యవసాయ భూములకు దశాబ్దాల కాలము నుండి దారి కొనసాగుతుండగా దీని పై ప్రభుత్వ సొమ్ముతో ఫార్మేషన్ రోడ్డు కూడా వేశారన్నారు. అక్రమంగా దారికి కందకం తవ్వి, స్మశాన వాటికను కూల్చివేసి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్ పోలపాక వెంకన్న, గిరిజన బాధిత రైతులు బిక్కు,వెంకటీ,రవి,శాలి, కమిలి తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా పూజలు

- లక్ష తులసి దళాలతో సహస్రనామార్చన...





కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగు తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ శనివారం లక్ష తులసి దళాలతో సహస్ర నామార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు గంప లక్ష్మణాచార్యులు,గంప శ్రావణ్ కుమారాచార్యులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం స్వామి వారికి తెలుగు నామ సంవత్సరం ఉగాదికి ముందు నాలుగు శనివారాలు బ్రహ్మోత్సవా లలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామం నుండే కాకుండా మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతం డాలుగా తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారని వారు తెలిపారు. గతంలో ఇక్కడ స్వామి వారి దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లు కూడ తిరిగేవని, నాలుగు వారాలు పండుగ వాతావరణం ఉండేదని, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు కొలుస్తారని అన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, పాలకులు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకురా వడానికి కృషి చేయాలని ఆలయ పూజారులు గంప లక్ష్మణాచార్యులు,గంప శ్రావణ్ కుమారాచార్యులు కోరారు. కాగా కలకోట సుధాకర్ రాజమణి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా లక్ష తులసి దళాలు ఓబిలి శెట్టి సంజయ్ శిరీష దంపతులు సమర్పించారు.

# అగ్రవర్ణ హంతకులను కఠినంగా శిక్షించాలి

## - కుమ్మెర మల్లన్నజాతరలో పసికందు మృతికి కారకులైన వారినీ శిక్షించాలని నిరసన ర్యాలీ

## - కుల సంఘాలు మహిళా సంఘాలు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు




ఆత్మకూరు ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల పసికందును కాళ్లతో తొక్కి చావుకు కారకులైన అగ్రవర్ణ అంతకులను కఠినంగా శిక్షించాలని కుల సంఘాలు మహిళా సంఘాలు ప్రజాప్రతినిధులు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. శుక్రవారం రాత్రి ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో కుల సంఘాలు, మహిళా సంఘాలు ,యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి చిన్నారి హత్యకు కారకులైన అగ్రవర్ణ రెడ్డి కులస్తులను ఎందుకు ప్రభుత్వం కఠినంగా శిక్షించడం లేదని.... ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అరెస్టు చేయాలి.. లేదంటే అగ్రవర్ణాలకు ఎస్సీ ఎస్టీ బీసీలు గుణపాఠం చెబుతారంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు అనంతరం చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని నీరుకుళ్ళ సెంటర్లో నివాళు లర్పించారు. స్థానిక సర్పంచ్ తడక నీరజ–శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ ఓట్లతో అందలమెక్కిన అగ్రవర్ణ నేతలు బీసీలపై దాడులు జరుగుతున్నా కూడా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అదే అగ్రవర్ణ కులస్తుల పసికందుకు ఇలా జరిగితే ముఖ్యమంత్రి వెంటనే స్పందించేవారు అని సర్పంచ్ అన్నారు. అదే బీసీ బిడ్డ కాబట్టి అంతకులు అగ్రవర్ణ రెడ్లు కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం లేదని పార్టీలకు అతీతంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో బీసీ బిడ్డ ఉంటే వెంటనే స్పందించే వారని సర్పంచి నీరజ– శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే అగ్రవర్ణ అహంకార అంతక రెడ్డిలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సర్పంచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీసులు సైతం సంఘటనపై స్పందించకపోవడం బాధాకరమైన విషయమని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఈ ఘటనపై స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి చేసి అంతకులకు కఠినంగా శిక్ష పడే వరకు వదిలిపెట్టేది లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్, పూలే ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాజమౌళి, మాజీ సర్పంచ్ అర్షం బలరాం, రజక సంఘం నాయకులు దురిశెట్టి రాంబాబు, శ్రావణ్, మాల మహానాడు నాయకులు పశుల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల రాజు, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు అర్షం మధుకర్, దుండి కుమార్ స్వామి, పొనుగోటి సత్యనారాయణ, తో పాటు యువజన సంఘాలు, కుల సంఘాలు, మహిళా సంఘాలు రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు ఎల్లమ్మతల్లి ఆశీస్సులు ఉండాలి

## - డోర్నకల్ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ జాటోత్ ప్రమీల



మరిపెడ,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్(సూర్య): దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాని ప్రతిఒక్కరూ భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సతీమణి డాక్టర్ జాటోత్ ప్రమీల అన్నారు. శనివారం ఆమె మరిపెడ మండలంలోని అజ్మీరా తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ అజ్మీరా రవి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,నాయకులు రఘునందన్ రెడ్డి,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, పెద్దలు,తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ వార్షిక రోబోటిక్ ఎగ్జిబిషన్ రోబోటిక్‌లో కొడకండ్ల గురుకుల విద్యార్థినిల ప్రతిభ



కొడకండ్ల,ఫిబ్రవరి 28మేజర్ న్యూస్ (సూర్య) : సోహం అకాడమీ వారు ఉప్పల్ లోని మినీ శిల్పారామంలో నిర్వహించిన ఐదవ వార్షిక రోబోటిక్స్ ఎగ్జిబిషన్ లో కొడకండ్ల గురుకుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.డు ఇట్ యువర్ సెల్ఫ్ కేటగిరిలో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం జిల్లాలో ప్రథమ స్థానం సాధించినట్టు ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ తెలిపారు.సోహమ్ అకాడమీ వారు రాష్ట్రంలోని 250 కి పైగా ప్రభుత్వ పాఠశాలలో రోబోటిక్స్ మరియు స్టెమ్ పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయురాలు యమున హారిక లతోపాటు విద్యార్థినులను ప్రిన్సిపల్ అభినందించారు.

# పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

## - దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ భవనము ఆవరణలో శనివారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలున్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. బాల్య వివాహాలు సమాజానికి ముప్పని, చిన్నారుల భవిష్యత్ ను నాశనం చేసే దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించడం నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులలో జోక్యం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు జిపిఓ శ్రీధర్ వార్డు సభ్యురాలు సుమలత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి...

## - మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్‌రావు

## - సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు



కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించారని కేసముద్రం మునిసిపాలిటీ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు అన్నారు. కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ వేడుకలకు వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, పిల్లలు ఏర్పాటు చేసిన వివిధ ప్రయోగాలను వీక్షించి అభినందించారు. ఈ సందర్భంగా అల్లం రమ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థిని విదార్థులు కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు.తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించి సమాజంలో చక్కని పేరు ప్రఖ్యాతలు పొందాలని అన్నారు.మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన సందర్భంగా డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగులపాటి ఉమాకర్,అల్లం గణేష్ యాదవ్,భూక్య అరుణ్, పాల ముకేష్, కోదండ పాణి,కాట్రేవుల హరి కృష్ణ,రాజ శేఖర్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫేయిర్ తో విద్యార్థుల మేధస్సుకు పదును

## - మరిపెడ సీఐ రాజ్‌కుమార్,ఎంఈవో అనితా దేవి



మరిపెడ,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్(సూర్య):బాల్య దశలో విద్యార్థులకు విద్యతో పాటుగా సాంకేతిక పరిజ్ఞానం,సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని,సైన్స్ ఫేయిర్ వంటా కార్యక్రమాలతో విద్యార్థుల మేధస్సుకు ఉపయోగకరమని మరిపెడ సీఐ రాజ్ కుమార్,ఎంఈవో అనితా దేవి అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తొర్రురు డివిజన్ స్థాయి ప్రభుత్వ,ప్రయివేటు విద్యార్థులకు ఏర్పాటు చేసిన సైన్స్ ఫేయి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు.తొలుత విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించి వాటి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. సాంకేతికతో సమాజానికి ఉపయోగపడే ఎగ్జిబిట్స్ను ప్రదర్శించి విద్యార్థులను అభినందించారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో ఘనంగా సైన్స్ డే వేడుకలు



కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మునిసిపాలిటీ పరిధి,కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణం విద్యార్థుల శాస్త్రీయ ఆవిష్కరణలతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి కాలేరు యాదగిరి పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తో కలిసి భారత ప్రముఖ శాస్త్రవేత్త సి.వి రామన్, మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు.ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ సైన్స్ మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల్లో పెంపొందితేనే దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో సమాజంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే పరిశోధనా దృక్పథం అలవరచుకుని కొత్త ఆవిష్కరణలకు దారి తీయాలని సూచించారు.అనంతరం విద్యార్థులు రూపొందించిన సుమారు 300 ఎగ్జిబిట్లను ఆయన పరిశీలించారు.పర్యావరణ పరిరక్షణ, నూతన శక్తి వనరులు, సాంకేతిక ఆవిష్కరణలు వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.విద్యార్థుల ప్రతిభను అభినం దిస్తూ, ఇలాంటి ప్రదర్శనలు వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు.పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని అభినందించారు.పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి, సృజనాత్మకత పెంపొందించేందుకు పాఠశాల ఎప్పటికప్పుడు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహి స్తోందన్నారు.జాతీయ సైన్స్ డే యొక్క ప్రాముఖ్యతను వివరించి, శాస్త్రవేత్తల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలి

- రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ
- గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్



కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): రిటైర్డ్ ఉద్యోగుల బకా యిలు ఏక మొత్తంలో మార్చి 2 వ తేదీ లోగా చెల్లించాలని లేనిచో ఆమరణనిరాహార దీక్ష ధర్నా చౌక్ ఇందిరాపార్క్ హైదరాబాద్ నందు చేపడతానని గత అసెంబ్లీ సమావేశాలలో ప్రభు త్వానికి చెప్పిన ప్పటికీ నేటి వరకు చెల్లించక పోవడం దారుణం అని, మార్చి 2 వ తేదీన ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి నిరాహార దీక్షకు పూనుకున్నారని,రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రేవా జిల్లా అధ్యక్షుడు సంకాబద్రి నారాయణ, గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్ తెలిపారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. నేటికీ 78 మంది ఉద్యోగ ఉపాధ్యాయులు తమ దాచుకున్న డబ్బులు రాకపోవడం వైద్యం చేసుకోకపోవడం వల్ల తమ ప్రాణాలను వదిలారని, ప్రభుత్వం ఇకనైనా స్పందించి ప్రభుత్వ హత్యలను ఆపాలని సంకా బద్రినారాయణ కోరారు. ఈ ఆమరణ నిరాహార దీక్షకు అధిక సంఖ్యలో హాజరై మనకు రావాల్సిన డబ్బులు అన్నిటిని వచ్చే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి చేయడం కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ రాతి గుండె ప్రభుత్వం మన సమస్య పట్ల పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తుంది అన్నారు.మన సమస్య పట్ల తెలంగాణ రాష్ట్రంలో ఏకైక కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి దీక్ష చేయుటకు ముందుకొచ్చినారని కాబట్టి అధిక సంఖ్యలో రిటైర్డ్ అయిన ఉద్యోగ,ఉపాధ్యాయ మిత్రులందరూ హాజరు కావాలని రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ కోరారు.ఈ కార్యక్రమంలో మురళీధర స్వామి,సుంకర వెంకటేశ్వర్లు, నిరంజన్ రెడ్డి, ఉమాదేవి,పద్మ,బిక్షం, చంద్రమౌళి,దర్గయ్య, విజయ్ కుమార్, ఏసురత్నం,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ జీవితంలో ఒక భాగం

- ప్రధానోపాధ్యాయుడు వెంకట రాజయ్య



దంతాలపల్లి,ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండల కేంద్రంలోని కుమ్మరి కుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట రాజయ్య అధ్యక్షతన శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ జీవితంలో ఒక భాగం అని,విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవడం వల్ల భవిష్యత్తులో మంచి విద్యావేత్తలుగా, శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదుగవచ్చని సూచించారు. కార్యక్రమంలో 10 వ తరగతి చదువుతున్న గందసిరి రుత్విక్ మను,9 వ తరగతి చదువుతున్న చిల్ల స్ఫూర్తి,పూజిత గుండెకు సంబంధించిన బాహ్య, అంతర చిత్రాలు గీసి గుండె యొక్క భాగాలను గుర్తించి గుండె పనితీరును వివరించడం ఆకట్టుకుంది.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

- జెడ్పీ సీఈఓ



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో శనివారం జెడ్పీ సీఈఓ శేషాద్రి పర్యటించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి భవనం శిథిలావస్థ, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. భవనం మరమ్మతులు, పరిశుభ్రతపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం గట్ల నర్సింగాపూర్‌లో వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు. గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వార్డు సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఎంపీఓ నాగరాజు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే వేడుకలు



కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, రంగాపురం గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రం-1లో అంగన్ వాడీ టీచర్ కన్న జయమ్మ ఆధ్వర్యంలో శనివారం ఈసీసీఈ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్ కన్న జయమ్మ మాట్లాడుతూ..ప్రతినెల నాలుగవ శనివారం అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే నిర్వహిస్తా మని తెలిపారు.ఈ సందర్భంగా ఫిబ్రవరి నెలకు సంబంధించిన ప్రీస్కూల్ యాక్టివిటీస్, ప్రీ స్కూల్ సిలబస్ గురించి, ప్రీ స్కూల్ పిల్లలు అంగన్ వాడీ కేంద్రంలో ఎంత వరకు నేర్చుకున్నారనే విషయాన్ని పిల్లల తల్లిదండ్రులకు తెలియజే యడంతో పాటు వారి సలహాలు,సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ కందునూరి భారతమ్మ, పాఠశాల ఉపాధ్యా యినీలు సరిత, షాహెదా, మదర్స్ మారేడి ఇందుతో పాటు పలువురు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# తాటిపెల్లి మహేష్‌కు పితృవియోగం

- తాటిపల్లి కొమురయ్య పార్థివదేహానికి నివాళులు కుటుంబానికి పరామర్శ
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ తండ్రి తాటిపల్లి కొమురయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా శనివారం వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు ఉన్నారు.

# శిల్పాలకు నిలయంగా గూడూరు

- పాకాల వాగు వద్ద బయటపడిన పురాతన శిల్పాలు
- శిల్పాలకు మారుపేరుగా గూడూరు ప్రాచుర్యం
- ఏ మూల చూసినా శిల్పాలే దర్శనం ఇస్తాయి...
- ఈ విగ్రహాలకు పూజలు నిర్వహించాలి-రైతులు







గూడూరు ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్( సూర్య): మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామపంచాయతీ శిల్పాలకు నిలయంగా మారిందని చెప్పవచ్చు. కాకతీయుల కాలం నాటి శిల్పాలు ఇక్కడ ఎటు చూసినా దర్శనం ఇస్తాయని నిదర్శనం ఏర్పడింది. పాకాల వాగు వద్ద నాగదేవత, గ్రామ దేవతల విగ్రహాలు బయటపడినట్లు తెలిసింది. ఇదే వాగు వద్ద గత కొన్నాళ్ల క్రితం గంగాదేవి విగ్రహం కూడా బయటపడినట్లు సమాచారం. గూడూరు గ్రామపంచాయతీలో ప్రధాన ఆలయాలు అయినటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, సనాతన శివాలయలకు ఈ విగ్రహాలు అనుసంధానం చేయబడి ఉందని చెప్పవచ్చు. ఇక్కడ బయటపడిన విగ్రహాలు రాణి రుద్రమదేవి కాలం నాటిదిగా కాకతీయులు వీటిని ప్రతిష్టించారు అని స్థానికులు చెబుతున్నారు.

**పాకాల వాగు వద్ద బయటపడిన శిల్పాలు**

శుక్రవారం ఉదయం పాకాల వాగు వద్ద వ్యవసాయం చేసుకుంటున్న రైతులు వ్యవసాయం చేస్తుండగా వాగు ఒడ్డున రెండు విగ్రహాలు బయటపడ్డాయి. ఇందులో ఒక విగ్రహం నాగదేవతగా ఒక విగ్రహం గ్రామ దేవతలుగా ఉన్నట్లు అక్కడి రైతులు గుర్తించారు. మిగతా విగ్రహం కోటి చెరువు ముత్యాలమ్మ గుడి సమీపంలో ఒక రైతు పొలంలో నాగదేవతను పోలిన విగ్రహం కూడా బయటపడిందని తెలిపారు. దీనితోపాటు తల లేకుండా పడి ఉన్న విగ్రహం కూడా పాకాల వాగు వెంట దర్శనం ఇస్తాయి.

**శిల్పాలకు మారుపేరుగా గూడూరు ప్రాచుర్యం**

గూడూరు గ్రామపంచాయతీలో ప్రధానంగా ఉండేవి ఆలయాలు అని చెప్పవచ్చు గుడులు ఉన్న గ్రామాన్ని గూడి ఊరుగా అప్పట్లో పిలిచేవారని, ఇప్పుడు ఆ గుడి ఊరు గూడూరుగా మార్పు చెందింది అని పూర్వీకులు చెబుతున్నారు. ఈ గుడుల నిర్మాణం కోసం శిల్పాలను ఏర్పాటు చేస్తున్న క్రమంలో కాకతీయుల వంశీయులు అక్కడక్కడ శిల్పాలను ఏర్పాటు చేశారు అని స్థానికులు విశ్వసిస్తున్నారు.

**ఏ మూల చూసినా శిల్పాలే**

గ్రామంలో ఉన్నటువంటి సనాతన శివాలయంలో ఎక్కడలేని విధంగా ఈ ఆలయంలో శిల్పాలు దర్శనం ఇస్తాయి. ఈ శిల్పాలతో పాటు ఏకశిలపై శివపార్వతుల విగ్రహాలు కూడా మనం చూడవచ్చు. వీటితోపాటు నాలుగు దిక్కుల నందులు కూడా ఉండటం విశేషం. మరో విశేషం గ్రామపంచాయతీలో ప్రధాన ఆలయం అయినటువంటి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం లో కూడా లక్ష్మీనారాయణ స్వామి విగ్రహాలతో పాటు హనుమాన్ విగ్రహం కూడా ప్రత్యేకంగా ఆకర్షిస్తుంది. లక్ష్మీనరసింహస్వామి ఆలయం చుట్టూ విగ్రహాలు కూడా చూపరులను ఆకట్టుకుంటాయి. ఈ విగ్రహాలే కాకుండా గూడూరు మండలంలో నలుదిక్కుల ఎటు చూసినా కాకతీయుల కాలం నాటి పురాతన విగ్రహాలు అక్కడక్కడ దర్శనం ఇస్తాయి. వీటికి ఉదాహరణగా చిర్రకుంట గ్రామ శివారు సుద్దరావుల కట్ట దగ్గర కూడా కాకతీయుల కాలంనాటి ఒక విగ్రహం కూడా ఉండడం విశేషం.

**ఈ విగ్రహాలకు పూజలు నిర్వహించాలి-రైతులు**



పాకాల వాగు వద్ద బయటపడిన విగ్రహాలను ఒక ప్రత్యేకమైన స్థానంలో ఏర్పాటు చేసి వాటి పూజలు నిర్వహించాలని స్థానిక రైతులు కోరారు. ఈ విగ్రహాలను పురావస్తు శాఖ అధికారులు లేదా ఎండోమెంట్ అధికారులు సందర్శించి వీటిని ఆలయం వద్ద ఏర్పాటు చేయాలని కప్పల అనిల్ కోరారు. వాగు వద్ద ఉన్న విగ్రహాలను గ్రామస్తులు గుర్తించి వీటిని అనువైన స్థలంలో తరలించుటకు సహకరించి వీటికి పూజలు చేయడానికి కృషి చేయాలని కప్పల అనిల్ కోరారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో రోడ్డు ప్రమాద భీమా కేసులు అధికంగా పరిష్కరించాలి

### - జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ




మహబూబాబాద్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రోడ్డు ప్రమాద భీమా కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించాలని జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ సన్నాహక చర్యల్లో భాగంగా శనివారం బీమా కంపెనీల న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులకు భీమా చట్టం సంక్షేమ పరమైనదని, బీమా సంస్థలు బాధితులకు సత్వర పరిహారం అందించేందుకు సహకరించాలని సూచించారు. బాధితుల తరపు న్యాయవాదులు రాజీకి ముందుకు వస్తే పరిశీలిస్తామని బీమా కంపెనీల ప్రతినిధులు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ జరిగితే బీమా సంస్థలకు వడ్డీ తగ్గింపు, బాధితులకు త్వరిత పరిహారం లభిస్తుందని పేర్కొంటూ, ఇరు పక్షాలు జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని జిల్లా జడ్జి సూచించారు.

## 108 కి ఫోను రాగానే స్పందించాలి

### - జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్





ఆత్మకూరు ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య) : శనివారం ఆత్మకూరు మండలంలో ఉన్న 108 అంబులెన్స్ ను జిల్లా మేనేజర్ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అంబులెన్స్లో అన్ని రకాల అత్యవసర మందులు, రిజిస్టర్లు మందుల కాల పరిమితులను పరిశీలించారు మరియు వైద్య పరికరాలు ఎలా పనిచేస్తున్నాయో తనిఖీ చేశారు. అత్యవసర ఆపద సమయంలో ప్రజలు 108 కి కాల్ చేయగానే వెంటనే స్పందించి ప్రమాద స్థలికి చేరుకొని అత్యవసర వైద్యం చేసి గవర్నమెంట్ హాస్పిటల్ కు చేర్చాలని సూచించారు. ఎండాకాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు ఎండాకాలంలో వచ్చే ప్రమాదాల గురించి సిబ్బందికి సూచించారు .ఎండాకాలంలో అత్యవసర సమయంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు గాని గ్లూకోజులు గ్లూకోన్ డి ఐస్ ప్యాక్ లు అందుబాటులో ఉంచామని తెలిపారు. గత జనవరి ఫిబ్రవరిలో ఇప్పటివరకు 150 కేసులు ప్రాణాలు కాపాడునట్లు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎం టి నరేష్ ,రమేష్, అనిల్ కుమార్, ప్రకాష్ ,రాజు పాల్గొన్నారు.

# చట్టాలు మన రక్షణ కవచాలు

## - సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్




కొడకండ్ల,ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య) : భారత రాజ్యాంగం ఏర్పాటు చేసిన చట్టాలు భారత ప్రజలు అందరికీ రక్షణ కవచాలు అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని మాల కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఎస్సీలకు చట్టాల పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె రెవెన్యూ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఇచ్చిందన్నారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ కాస్ట్స్ (రాజ) వారికి రక్షణ కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చింది.మొదటగా, షెడ్యూల్డ్ క్యాస్ట్ మరియు షెడ్యూల్డ్ ట్రైబస్ యాక్ట్ . ఈ చట్టం ప్రకారం ఎస్సీ,ఎస్టీ వ్యక్తులపై దాడి చేయడం, అవమానించడం, భూమి ఆక్రమించడం, సామాజికంగా బహిష్కరించడం లాంటి చర్యలు తీవ్రమైన నేరాలు గా భావించాలన్నారు. బాధితులకు ప్రభుత్వం పరిహారం, ప్రత్యేక కోర్టులు, వేగవంతమైన న్యాయం అందిస్తున్నాయని తెలిపారు.ఇక




ప్రొటెక్షన్ అఫ్ సివిల్ రైట్స్ యాక్ట్ ద్వారా అశ్పృశ్యత నిషేధించబడిందనీ దేవాలయాలు, నీటి వనరులు, హోటళ్లు, ప్రజా స్థలాల్లో ఎలాంటి వివక్ష చేయరాదన్నారు.విద్య మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కూడా ూజలకు ఒక గొప్ప అవకాశంగా ఉన్నాయనీ ప్రభుత్వం పలు స్కాలర్షిప్‌లు, హాస్టల్ సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందిస్తోందనీ అన్నారు. గ్రామంలో ఎలాంటి వివక్ష లేకుండా ప్రజా పాలన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఫిర్యాదులు వస్తే వెంటనే కించ పరిచే విధంగా ఎవరు ప్రవర్తించిన పోలీసులకు తెలియజేయాలనీ అవగాహన నిర్వహించారూ.ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలి.మన గ్రామం వివక్షలేని, సమానత్వంతో కూడిన గ్రామంగా అందరం కలిసికట్టుగా పని చేస్తేనే ఇది సాధ్యం అన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




దేవరుప్పుల ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామ స్థానిక హరిజన కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాస్కుల అంజయ్య తెలియజేసారు. ఇందులో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులై వారి వారి బాధ్యతలను సక్రమంగా ఉత్సాహంగా నిర్వహించారు. గోపాలదాస్ సారిక ప్రధానోపాధ్యాయులుగా, రాపాక రియాన్సిక తెలుగు, రాపాక గగనశ్రీ గణితం, బత్తిని దినేష్ ఇ వి ఎస్, జంగా కార్తీక్ పి ఇ టి గా, మరియు డి ఇ ఓ గా రాపాక వరుణ్ తేజ ఒక్కరోజు ఉపధ్యాయులు గా చక్కటి ప్రతిభ కనపర్చారు. అనంతరం రివ్యూ మీటింగ్ లో విద్యార్థులు అందరు వారి వారి అనుభవాలు పంచుకున్నారు. ఆకస్మికంగా డి ఇ ఓ పాఠశాల ను సందర్శించి 3వ తరగతి విద్యార్థులు ఎఫ్ ఎల్ ఎస్ ను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసిస్తూ ఇంకా బాగా కష్టపడి పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచాలని, అశీదుకు కాలానివాసులు తల్లితండ్రులు బాధ్యతతో బడిని బాగు చేసుకోవాలని ఇంకా విలువైన విషయాలు ఎన్నో సూచించారు. తధనంతరం అంజయ్య సార్ మాట్లాడుతూ మా పిల్లలు ప్రతిభ గల పిల్లలని చాలా చక్కటి వేశాధారణ, భోదన జరిగించారని వారి ప్రతిభను కొనియాడారు.

## ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు..



కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల యందు శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నా మని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, సైన్స్ ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్, డి.విజయ్‌చందర్, పి నరసింహారెడ్డి,సిహెచ్ నాగయ్య తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన ముగ్గుల పోటీలు,వివిధ రకాల ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించడంతో పాటు క్విజ్, నృత్య ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. విద్యా ర్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు విద్యార్థులు, వారికి శిక్షణ ఇచ్చిన సైన్స్ ఉపాధ్యాయులను అభి నందించారు.శాస్త్ర సాంకేతికత మానవ జీవితాన్ని సులభతరం చేయడంలో దేశాభి వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, సైన్సు విజ్ఞానం వలన కమ్యూ నికేషన్, సులభమైన జీవనం,రవాణా రంగం, వైద్యము,శస్త్ర చికిత్స లు,వ్యవసాయ రంగం, డిజిటల్ లెర్నింగ్, అంతరిక్ష పరిశోధన రంగాలలో రాణించ వచ్చని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యా యులు జి.కుమార స్వామి, డాక్టర్ కొమ్ము రాజేందర్, జి.శ్రీనివాస్, సత్యనారాయణ, భద్ర సింగ్, శ్రీనివాస్, మదన్మో హన్ యాదగిరి, మధు, కృష్ణవేణి, శ్రీవిద్య, లక్ష్మీ కుమారి, సమీనా, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించిన గీతాంజలి స్కూల్స్



మహబూబాబాద్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్న శాస్త్రీయ ప్రాజెక్టులను ప్రదర్శించి, సైన్స్‌పై ప్రసంగాలు చేసి ఆకట్టుకున్నారు. శాస్త్రం మన దైనందిన జీవితంలో ఎంత ముఖ్యమో ఉపాధ్యాయులు వివరించారు. ముఖ్యంగా సర్ సి.వి. రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గురించి తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ కోన కంచి రామ కృష్ణ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, శాస్త్రవేత్తల బాటలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మార్చి 2, 2026న మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ ప్రసంగించనున్నారని అందరూ పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



మహబూబాబాద్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శాలిని షాకెల్లి శనివారం సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందిస్తున్న ఆహారం, తాగునీరు, వంటశాల, బ్యారక్‌ల పరిశుభ్రతను పరిశీలించారు.విచారణలో ఉన్న ఖైదీలకు తగిన న్యాయ సహాయం అందుతుందా లేదా అన్నదాన్ని సమీక్షించారు. ప్రైవేట్ న్యాయవాదులను నియమించుకోలేని ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదులను కేటాయిస్తామని తెలిపారు. జైలులో ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ సేవలను ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలు

- సంత్ సేవా లాల్ ఆశయాలు మార్గదర్శకం
- ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్





జనగామ సూర్య టౌన్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ : జనగామ పట్టణ కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు భక్తి, ఆధ్యాత్మిక శ్రద్ధలతో ఘనంగా జరుపుకోబడ్డాయి. ఈ కార్యక్రమం జనగామ పట్టణంలో ప్రత్యేకంగా జరిగింది. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ వ్యవహరించగా, సభకు అజ్మీరా స్వామి నాయక్ అధ్యక్షత వహించారు.జనగామ నియోజకవర్గ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ అలాగే ఆర్డీవో గోపీరామ్ పాల్గొని బోగ్ బండారు కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గిరిజన సోదర సోదరీమణులకు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ ఆశయాలు అందరికీ ఆదర్శమని యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలని కోరారు. బంజారాల అభివృద్ధికి తాను పాటుపడతానని హామీ ఇచ్చారు.ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు టీపీసీసీ మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ 287 సంవత్సరాల క్రితం ఎలాంటి చదువు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి లేని సమయంలో సంత్ సేవా లాల్ సంచార జాతులుగా జీవించిన బంజారాలు స్థిర నివాసం ఏర్పరచుకొని, శాఖాహారం అలవాటు చేసుకుని, మద్యపానంను దూరంగా ఉంచి, వ్యవసాయాన్ని ఆధారంగా జీవించాల్సిన అవసరం ఉంది అని. జాతి ఐక్యతే అభివృద్ధికి మూలమని ఆయన బోధించారు.తెలంగాణ ఉద్యమంలో ముందుగా నిలిచిన బంజారా సమాజం, నేటి పరిస్థితుల్లో తమ జాతి ప్రయోజనాల కోసం మరింత ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న బంజారా ప్రజలు తమ భాష, సంప్రదాయ వేషధారణను పరిరక్షించుకోవాలని సూచించారు. జాతి ఐక్యంతో ఎలాంటి లక్ష్యాలు సాధ్యమని అన్నారు. జనగామలో బంజారా భవన్ నిర్మాణం, ఠాణు నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలిపారు. యువత సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, సామాజిక ఐక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు.సభాధ్యక్షులు స్వామి నాయక్, ప్రభుత్వాలు బంజారాలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, వారి సమగ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. నెహ్రూ పార్క్ నుండి జూబ్లీ ఫంక్షన్ హాల్ వరకు సంప్రదాయ నృత్యాలు, వస్త్రధారణతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో బోగ్ బండారం కార్యక్రమం జరిగింది.నూతన మున్సిపల్ చైర్మెన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ దంపతులను సన్మానం చేశారు. పట్టణంలో బంజారాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. బంజారా ప్రజాప్రతినిధులకు సన్మానం మూడునియోజకవర్గాల పరిధిలోని దాదాపు 100 మంది బంజారా సర్పంచ్‌లను డాక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపీరామ్, ఎమ్మార్వో, గాంధీ నాయక్,మూడ్ లక్ష్మణ్ నాయక్, మూడావత్ సంపత్ నాయక్, బిక్షపతి నాయక్, సుమన్ నాయక్, వాంకుడోతు అనిత, కొర్ర రాజేంద్ర నాయక్, భూక్య జూమ్లాల్ నాయక్, భూక్య జయరాం నాయక్, కోటి ,ధారావత్ రాజు నాయక్, బానోత్ వెంకటేష్,కమిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, సర్పంచ్‌లు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరిక

నల్లబెల్లి, ఫిబ్రవరి 28, సూర్య మేజర్ న్యూస్, రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు 2వార్డు అభ్యర్థి రాపర్తి రాజు,7వార్డు అభ్యర్థి బాలాభద్ర రాజు,4 వార్డు అభ్యర్థి మచ్చిక నర్సింహా స్వామి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన రంగాపురం గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో క్రమంగా బీజేపీ పార్టీ బలపడుతోందని అన్నారు.ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరడం.. పార్టీపై మరింత విశ్వాసం పెరగడానికి నిదర్శనం అన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ను మట్టికరిపించేది బీజేపీ పార్టీ మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్,జిల్లా నాయకులు వల్లే పర్వతాలు, ఓబీసీ మోర్చా మండల నాయకులు ములక రాజేష్,యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ ,రాపర్తి అనిల్ పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు





దేవరుప్పుల ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైన్స్ దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన పలు శాస్త్రీయ నమూనాలు, ఆవిష్కరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా "మిస్సైల్స్" నమూనా ద్వారా మన దేశ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన క్షిపణుల ప్రాధాన్యతను, దేశ భద్రత, సైన్స్ రంగంలో సాధించిన పురోగతిని వివరించారు. ఈ ప్రదర్శన విద్యార్థులలో అవగాహన పెంచడమే కాకుండా ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుకన్య అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టైలర్స్ అందరూ ఐక్యంగా ఉండాలి



గీసుగొండ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)స్వయం ఉపాధి మీద జీవనం సాగించే టైలర్స్ ఏకతాటిపై పోరాటాలు సాగించినపుడే ప్రభుత్వం పరంగా సంక్షేమ పథకాలను అందుకునే అవకాశం ఉందని సీనియర్ టైలర్ పొడేటి రాజు అన్నారు. ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా టైలర్ రాజు మాట్లాడుతూ డాక్టర్లు, యాక్టర్లు,పోలీసులు,జడ్జిలు, డ్రైవర్లు,భూమి మీద జీవిస్తున్న ప్రతి మానవాలికి, కులము, మతము, పేదరికము, ధనవంతులు, మంచివాడు, చెడ్డవాడు,భూమ్మీద జీవిస్తున్న ప్రతి మనిషికి మానవజాతి మనుగడకు మానవ శరీరానికి రక్షణ కవచముగా అందంగా కనబడుటకు బట్టలు కుట్టి మనిషి యొక్క రూపు రేఖలు మార్చగల శక్తి ఒక టైలర్ కు మాత్రమే సాధ్యమవు తుందన్నారు.ఇది ప్రతి ఒక్కరు అర్థం చేసుకుని టైలర్స్ కి గుర్తింపు ఇవ్వాలని కోరారు.